بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 9 సంచిక : 09

వార్షిక చందా 600/-రూ॥

29 ఫిబ్రవరి 2024 క్రీ, శ. 29 తబ్లీఘ్ 1403 హి, శ.

18 షహబాన్ 1445 హి,ఖ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوا اسۡتَجِیۡبُوۡا لِلّٰہِ وَلِلرَّسُوۡلِ اِذَا دَعَاکُمۡ لِمَا یُحۡیِیۡکُمۡ (سورۃ الانفال:25)

**అనువాదం: ఓ విశ్వాసులారా! అల్లాహ్ ప్రవక్త మిమ్ములను బ్రతికించుటకు పిలిచినప్పుడు ఉపస్థితులగుడు.**

**( అల్అన్ఫాల్: 25)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**సమస్యలన్ని మానవునికి ఎందుకు వస్తాయి అంటే మానవుడు దేవుని నుండి దూరముగా ఉంటూ జీవితాన్ని జీవిస్తుంటాడు. మరియు దేవున్ని లెక్కచేయడు, దేవున్ని అవమానిస్తుంటాడు. అల్లాహ్ తాలా ఆదేశాలను గౌరవించడు, పట్టించుకోడు. అప్పుడే జీవితం ఒక నరకంగా మారుతుంది.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.**

రెండు వస్తువుల కలయిక లేదా రాజేసుకోవడం వలన ఒకరకమైన వేడి పుడుతుంది. అదే విధముగా మానవుని ప్రేమ మరియు ప్రాపంచికత లేదా ప్రాపంచిక సామాగ్రిపై ఉన్నటు వంటి ప్రేమ రాజేసుకోవడం వలన దైవప్రేమ కాలిపోతుంది. మనస్సు అంధాకరమైపోయి దేవుని నుండి దూరంగా ఉంటుంది. అన్ని రకాల ఆందోళనలకు గురి అవుతుంది. కాని ప్రాపంచిక సామాగ్రి పట్ల ఉన్న ప్రేమయే దేవుని పట్ల ఉన్నచో, వారి ప్రేమ దేవుని ప్రేమలో లీనమైనచో ఆ సమయంలో రాజేసుకునే వేడి వలన అన్యారాధుల పట్ల ఉన్న ప్రేమ కాలిబూడిద అయిపోతుంది. ఆ ప్రాంతంలో ఒక తేజస్సు మరియు కాంతి నిండిపోతుంది. అప్పుడు దేవుని అభిష్టమే అతని అభిష్టముగా, అతని ఆకాంక్ష దేవుని ఆకాంక్షకు అనుగుణంగా మారిపోతుంటాయి. ఈ స్థితికి చేరుకున్న తరువాతనే దేవుని పట్ల ఉండే ప్రేమ అతనికి ప్రాణ వాయువుగా గోచరిస్తుంటుంది. ఏ విధముగానైతే జీవితం కొరకు కొన్ని జీవిత అభిరుచులుంటాయో అదే విధముగా అతని జీవితం కొరకే కేవలం అల్లాహ్ మరియు అల్లాహ్ ఆవశ్యకతయే ఉంటుంది. మరొక పదాలలో చెప్పదలచినచో అతని సంతోషం, సు:ఖము రెండు అల్లాహ్లోనే ఉంటాయి. ఆ స్థితిలో ప్రాపంచీకులతో అతనికి ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఎదురైన వాటిని పట్టించుకోడు. కాని వాస్తవం ఏమిటనగా, ఆ బాధలు, కష్టాలలో కూడ అతడు సంతృప్తిని మరియు సంతోషాన్ని దైవం నుండి పొందుతాడు. ప్రాపంచిక పరంగా ఉన్నవంటి గొప్ప గొప్ప సంపన్నులకు కూడ అట్టి భాగ్యము లభించదు.

ఇందుకు భిన్నముగా ఉన్నటు వంటి మానవుని పరిస్థితులు మరియు అతని జీవితం ఒక నరకప్రాయమే అనబడుతుంది. వాస్తవం చెప్పదలచినచో దేవుడు లేని జీవితంను జీవించడం కూడ ఒక నరకమే.

ఒక హదీస్ ద్వారా తెలియునదేమనగా, జ్వరం కూడ నరకపు అగ్నికి సంబంధించినదే. మానవునికి వచ్చునట్టి వివిధ రకాల జబ్బులు మరియు సమస్యలు కూడ నరకమునకు ఉదాహరణను పోలి ఉంటాయి. అందుకు కారణం అవి పరలోకంనకు సాక్ష్యముగా నిలవడం కోసం. మంచి చెడుల ప్రతిఫల సమస్యల వాస్తవికతను నిదర్శనంగా నిలవడం కోసం. రక్తార్పిత సిద్ధాంతం వంటి చెడు సమస్యలను ఖండించడం కోసం. ఉదా॥ కుష్టువ్యాధినే చూడండి. అవయవాలు పని చేయవు. అవయవాల నుండి చీము కారుతుంటుంది. మాట నెమ్మదిగా వస్తుంది. ఈ జబ్బుయే ఒక నరకాన్ని తలపిస్తుంది అంటే పైగా ప్రజలు కూడ చీదరించుకుంటారు. వదిలివేస్తారు. అతిగా ప్రేమించిన భార్య, పిల్లలు, తల్లిదండ్రులు కూడ ప్రక్కకు త్రప్పుకుంటారు. కొందరు గ్రుడ్డి వారు, చెవిటి వారు అవుతారు. మరి కొందరు అతి భయంకరమైన వ్యాధికి గురి అవుతుంటారు. కిడ్నీలలో రాళ్ళు వస్తుంటాయి. కడుపులో గడ్డలు అవుతాయి. ఈ సమస్యలన్ని మానవునికి ఎందుకు వస్తాయి అంటే మానవుడు దేవుని నుండి దూరముగా ఉంటూ జీవితాన్ని జీవిస్తుంటాడు. మరియు దేవున్ని లెక్కచేయడు, దేవున్ని అవమానిస్తుంటాడు. అల్లాహ్ తాలా ఆదేశాలను గౌరవించడు, పట్టించుకోడు. అప్పుడే జీవితం ఒక నరకంగా మారుతుంది. **(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 503-504, ప్రచురణ 2018 ఖాదియాన్)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2500) హజ్రత్ ఉక్బా బిన్ ఆమిర్ రజియల్లాహ్ ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి కొన్ని మేకలను ఇచ్చి, వాటిని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులలో పంచిపెట్టమని చెప్పారు. ఆ మేకలు ఖుర్బాని ఇవ్వడానికి నిర్ణయించబడినవి. వాటిలో 1సం॥నకు చెందిన ఒక మేక కూడ గలదు. ఆ విషయాన్ని హజ్రత్ ఉక్బా రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలుపగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం " ఆ మేకను నీవు ఖుర్బాని ఇచ్చుకో" అని వారితో అన్నారు.

(2501) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హష్షామ్ ఇలా ఉల్లేఖించారు. వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంను పొందారు. వారి తల్లిగారైన హజ్రత్ జైనబ్ బిన్త్ హమీద రజి గారు వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకవెళ్ళేవారు. (హజ్రత్ జైనబ్ రజి) ఇలా అన్నారు: ఓ రసూలుల్లాహ్! ఈ బాలుడి నుండి కూడ బైఅత్ తీసుకోండి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం "అతడు బాలుడే కదా!" అని చెప్పి, ఆపై హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బాలుడి తలపై చేతిని నిమరుతూ అతని కోసం దుఆ చేశారు. **(సహి బుఖారి, కితాబుల్ షిర్కత్, సంపుటి 4, ప్రచురణ 2008, ఖాదియాన్. )**

**సఅత్ అనే పదాన్ని కేవలం పరలోక శిక్ష కొరకే కాకుండా ప్రవక్తల సమాజం అభివృద్ధి చెందడం మరియు శత్రువులు వినాశనం కావడం వంటి ప్రత్యేక సందర్భాల కోసం కూడ సాఅత్ అనే పదాన్ని ఉపయోగించడం జరుగుతుంది.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు అల్ హజ్ అధ్యాయపు 2 మరియు 3 వ సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు.

ఈ సూక్తిలో జల్జలతు స్సాఅతి అనే పదాలు ఉపయోగించబడ్డాయి. వీటి వలన చూసిచూడనట్లుగా వ్యవహరించే వారు బహుశా ఇది పరలోకంలో అవిశ్వాసుల కొరకు సిద్ధం చేయబడిన శిక్షగా భావిస్తుంటారు. కాని ఇది వాస్తవం కాదు. ఖుర్ఆన్ కరీంను పారాయణం చేయడం వలన తెలియునదేమనగా సఅత్ అనే పదాన్ని కేవలం పరలోక శిక్ష కొరకే ఉపయోగించబడలేదు. వాస్తవాన్ని చూసినచో ప్రవక్తల సమాజం అభివృద్ధి చెందడం మరియు శత్రువులు వినాశనం కావడం వంటి ప్రత్యేక సందర్భాల కోసం కూడ సాఅత్ అనే పదాన్ని ఉపయోగించడం జరుగుతుంది.

చరిత్రను చూసినచ తెలియునదేమనగా, హుదేబియా ఒప్పందం తరువాత ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ మక్కాకు చెందిన ఖురైష్లు బనూ బకర్ తెగవారితో కలిసి ముసల్మానులతో ఒప్పందం చేసుకున్న బనూ ఖజాఅ తెగవారిపై దాడి చేశారు. ఆ తెగకు చెందిన అనేక మందిని హత్యచేశారు. ఆ సమయంలో బనూ ఖజాఅ వారు వెంటనే 40 మందిని వేగంగా పరుగెత్తే ఒంటెలపై కూర్చోబెట్టి వారు ఉల్లంఘించిన ఒప్పందాన్ని గూర్చి సమాచారాన్ని అందించడం కోసం మదీనాకు పంపించారు. అంతేగాకా పరస్పర ఒప్పందం ప్రకారం ఈ పరిస్థితులలో తమకు సహాయంను అందించమని, మక్కావారిపై దాడిచేసి ప్రతీకారం తీర్చుకోవాలని అభ్యర్థించారు. ఈ బృంధం ఇంకా మదీనాకు చేరుకోక ముందే అల్లాహ్ తాలా దైవ స్వప్నం ద్వార రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మక్కా వారు పాల్పడిన ఉల్లంఘనను గూర్చి తెలిపాడు.

ఆ కారణం చేతనే రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా వారిపై దాడి చేయడం కోసం 10వేల మంది సైనికులను సిద్ధం చేసుకొని హుజూర్ (స) ఒక్కొక్క ప్రాంతాన్ని దాటుకుంటూ రాత్రివేళ మక్కాకు సమీప ప్రాంతానికి చేరుకున్నారు. ఆపై హుజూర్ (స) ప్రతి ఒక్కరికి తమ తమ గుడారాల ముందు పెద్ద ఎత్తున మంటను రాజేయాలని ఆదేశించారు. ఒక అడవిలో రాత్రివేళ 10వేల మంది తమ గుడారాల ముందు పెద్ద ఎత్తున మంటలను రాజేసినప్పుడు కనిపించే దృశ్యం అతి భయంకరముగా ఉంది. కాని హుజూర్ (స) ఈ ఏర్పాట్లన్ని చాలా గోప్యముగా చేశారు కాబట్టి మక్కావారికి ముసల్మానుల సైన్యం వారి ముందే గుడారాలను వేస్తుందనే ఈ విషయం తెలియలేదు.

**(రాబోవు సంచికలో)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఒకవేళ దేవుని ప్రత్యేక సహాయ సహకారాలు లేకున్నచో మరియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుచూపు ముసల్మానులను ఎల్లప్పుడు చురుకుగా, అప్రమత్తముగా ఉండునట్లు చేసింది. హుజూర్ (స) శత్రువు మూకలు దాడులు చేయడానికి ముందే వారి పారిపోయే విధముగా వ్యూహాలు రచించనిచో ఆ రోజులలో ముసల్మానుల వినాశనంలో ఏమాత్రం సంకోచం ఉండేది కాదు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానుల కోసం జన్నతుల్ బఖీని సమాధుల గడ్డ (ఖబరస్తాన్)గా నిర్ణయించిన రోజు నుండి నేటి వరకు అట్టి ఖబరస్తాన్‌కు ఒక ప్రత్యేకత మరియు వైభవము గలదు. ఈ ప్రత్యేకత మరియు వైభవములు చిరకాలం ఉంటాయి.

హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ రజి గారే మదీనాలో మొదట చనిపోయిన ముహాజిర్ అనుచరుడు.

హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ రజి గారి మరణం వలన ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చాలా బాధ కల్గింది. ఒక కథనములో ఈ విధముగా గలదు. వారి మరణం తరువాత హుజూర్ (స) వారి నుదటిపై ముద్దు పెట్టారు. ఆ సమయంలో హుజూర్ కన్నులలో నుండి కన్నీరు కారుచుండెను.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె హజ్రత్ రుఖియా రజి గారి మరణం. హజ్రత్ ఉస్మాన్ ఘని రజితో హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ రజియల్లాహ్ అన్‌హా గారి వివాహం మరియు వారి మరణం కూడ.

ఒక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ ఉమ్మేకుల్సూమ్ రజి మృతి చెందిన సందర్భమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఒకవేళ నాకు మూడవ కుమార్తె ఉన్నచో ఆమె వివాహం కూడ నేను హజ్రత్ ఉస్మాన్‌తో జరిపించేవాడిని.

బనూ ఘత్ఫాన్ యుద్ధం, బుహరాన్ యుద్ధం మరియు బనూ హోరిస యుద్ధంల ప్రస్తావనతో పాటు ఇస్లాం చరిత్రలో హిజ్రి 2 మరియు 3వ సంవత్సరాలలో చోటు చేసుకున్న కొన్ని ఘటనల ప్రస్తావన.

ఫలస్తీన్ పీడిత ప్రజానీకం కోసం దుఆలు కొనసాగించమని పున: ప్రకటన.

అగ్రరాజ్యాలలో అధిక దేశాలు మరియు రాజకీయ నాయకులు ఫలస్తీనీయుల ప్రాణాలకు ఏ మాత్రం విలువను ఇవ్వడం లేదు. వారు తమ ప్రయోజనాలనే చూసుకుంటున్నారు. కాని ఏదిఏమైన వారు కూడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, అల్లాహ్ తాలా కూడ కొంత సమయం వరకు అవకాశంను ఇస్తాడు. కేవలం ఈ ఒక్క ప్రపంచమే కాదు. మరొక ప్రపంచం కూడ ఉన్నది.

మనం కూడ ప్రత్యేకముగా దుఆలు చేస్తూ ఉండాలి. అల్లాహ్ తాలా పీడిత ఫలస్తీనీయుల బాధలను దూరం చేయుగాకా!, వారిపై జరుగుతున్న దౌర్జన్యం నుండి వారికి మోక్షాన్ని కల్గించుగాకా!.

గౌ॥ మన్సూరా బాస్మా మరియు చౌద్రీ రషీద్ అహ్మద్ గార్ల ప్రత్యేకతల ప్రస్తావన మరియు పరోక్ష జనాజ.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 10 నవంబర్ 2023 ( 10 నబువ్వత్ 1402) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔
صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ۔

బదర్ యుద్ధం తరువాత వెంటనే జరిగిన మరికొన్ని సంఘటనలను ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను ఆధారను చేసుకొని వివరిస్తాను. ఈ క్రమంలో హిజ్రి 2వ సంవత్సరంలో చోటు చేసుకున్న అతి ముఖ్య సంఘటణలలో ఒకటి మదీనాలో జన్నతుల్ బఖీ అను ఖబరస్తాన్‌ను ఏర్పాటు చేయడం. జన్నతుల్ బఖీ యొక్క పునాది మరియు ప్రారంభంను గూర్చిన వివరాలు ఈ విధముగా గలవు. యూదులకు స్వంతముగా ఒక శ్మశాన వాటిక ఉండేది. అదే విధముగా అరబ్‌కు చెందిన వివిధ తెగల ప్రజలకు కూడ స్వంత సమాధుల గడ్డ ఉండేది. పవిత్రమైన మదీనా నగరం ఆ కాలంలో వివిధ వీధులలుగా విభజించబడింది కావున ప్రతి తెగవారు ఒక్కొక్క ప్రాంతంలో ఉండేవారు. మరియు సమీపంలోని ఒక విశాలమైన ప్రాంతంలో తమ మృతులను సమాధి చేసుకునేవారు. ఖుబా ప్రాంతానికి ప్రత్యేక సమాధుల గడ్డ ఉండేది. అది చాలా ప్రాముఖ్యతను కల్గినది. వాస్తవానికి దాని చుట్టు ప్రక్కల చిన్న చిన్న సమాధుల గడ్డలు కూడ ఉండేవి. బనూ జఫర్ తెగవారికి ఒక సమాధుల గడ్డ ఉండేది. బనూ సల్మా తెగవారికి ఒక సమాధుల గడ్డ ఉండేది. ఇతర సమాధుల గడ్డలలో ఒకటి బనూ సాఅద తెగవారికి కూడ గలదు. అట్టి సమాధుల గడ్డలోని ఖాళి ప్రాంతంను దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వేరు చేశారు. అదే విధముగా మస్జిద్-ఏ-నబ్వీ నిర్మించిన చోట కూడ ఖర్జూర వృక్షముల వనము ఉండేది. అందులో అన్యారాధులకు చెందిన ఒకటి రెండు సమాధులు కూడ ఉండేవి. ఆ సమాధుల గడ్డలన్నింటిలో అతి పురాతనమైనది బఖీఉల్ ఘర్‌ఖద్. ఇది చాలా ప్రాముఖ్యత కల్గిన సమాధుల గడ్డ. దానినే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానుల సమాధుల గడ్డ (ఖబరస్తాన్)గా నిర్ణయించారు. ఆ రోజు నుండి నేటి వరకు అట్టి ఖబరస్తాన్‌కు ఒక ప్రత్యేకత మరియు వైభవము గలదు. ఇవి చిరకాలం ఉంటాయి.

హజ్రత్ ఉబైదుల్లాహ్ బిన్ అబీ రాఫిఅ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం ముసల్మానులను సమాధి చేయుటకు ఒక ప్రత్యేక నేల కోసం అన్వేషించసాగారు. ఇందుకోసమే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనేక ప్రాంతాలను పరిశీలించారు. స్వయముగా చూసివచ్చారు. ఆ భాగ్యము బఖీఉల్ ఘర్‌ఖద్‌కు లభించింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు. ఈ ప్రాంతమునే అనగా బఖీ ఉల్ ఘర్‌ఖద్‌ను ఎంచుకోవాలని నన్ను ఆదేశించడమైనది. ఆ ప్రాంతాన్ని ఆ కాలంలో బఖీఉల్ ఖన్‌జబా అని కూడ పిలిచేవారు. ఆ ప్రాంతంలో అసంఖ్యామైన ఘర్‌ఖద్ చెట్లు మరియు ఖుదురూ అనే పొదలు ఉండేవి. ఈ ప్రాంతంలో దోమలు,

కీటకాలు వంటి కీటక జాతులకు చెందిన అనేక ప్రాణులు ఉండేవి. ఆ ప్రాంతం దుర్గంధం మరియు అడవిని తలపించునట్లు ఉన్నందున అక్కడి దోమలు ఒక్కసారిగా ఎగిరినప్పుడు పొగ మబ్బులు కమ్ముకున్న దృశ్యాన్ని తలపించేది. ఆ ప్రాంతంలో మొట్ట మొదట హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్ఊన్ రజి గారిని సమాధి చేయడం జరిగింది.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సమాధికి తలవైపు గుర్తుగా ఒక రాయిని నాటారు. ఆపై ఇతడు మనకోసం నాయకుడు అని అన్నారు. ఆ తరువాత ఎవరు చనిపోయినా కూడ ప్రజలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మృతుడిని ఎక్కడ సమాధి చేయాలి? అని అడిగేవారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మన నాయకులైన ఉస్మాన్ బిన్ మజ్ఊన్ సమాధికి సమీపంలో బఖీలో సమాధి చేయండి అని సూచించేవారు. బఖీ అనగా అరబి భాషలో దట్టమైన అడవిని తలపించు ప్రాంతం. ఎక్కువ చెట్లు ఉన్న ప్రాంతం. మొత్తానికి మదీనా వారు ఆ ప్రాంతాన్ని బఖీఉల్ ఘర్ఖద్ అనే పేరుతో పిలుచుకునే వారు. ఎందుకనగా నేను ముందుగా తెల్పినట్లుగా అక్కడ ఘర్ఖద్ పేరుగల చెట్లు ఉండేవి. జన్నత్ అనే పదానికి అరబిభాషలో ఒక ప్రత్యేకమైన తోట లేదా వనము అని అర్థం. అందుకే ఈ ప్రాంతంను విదేశి పర్యాటకులలో అధికులు జన్నతుల్ బఖీ పేరుతో పిలుచుకునేవారు.

అబ్దుల్ హమీద్ ఖాద్రీ గారు ఇంతటి వివరణను ఇచ్చారు. మరల ఇలా తెలిపారు. అరబ్‌లు సాధారణముగా తమ సమాధులను లేదా సమాధుల గడ్డను జన్నత్ అని పిలుచుకుంటారని మనం మాట్లాడకూడదు. ఈ ప్రాంతానికి మఖాబరుల్ బఖీ అని కూడ పేరు గలదు. అరబ్బేతరులు ఈ పేరుతోనే ఆ ప్రాంతాన్ని పిలుచు కుంటారు. **(జుస్తజూయే మదీనా, రచయిత అబ్దుల్ హమీద్ ఖాద్రీ, పేజి 598, ప్రచురణ ఓరియంటల్ పబ్లికేషన్స్ లాహోర్, పాకిస్తాన్ 2007)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ అంశంను గూర్చి సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో ఈ విధముగా పేర్కొన్నారు. " ఆ సంవత్సరపు చివరిలో " అనగా హిజ్రి 2వ సంవత్సరపు చివరిలో " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల కోసం మదీనాలో ఒక సమాధుల ప్రాంతాన్ని నిర్ధేశించారు. దానినే జన్నతుల్ బఖీ పేరుతో పిలుచుకుంటారు. ఆ తరువాత నుండి అనుచరులు (రజి) ఆ ప్రాంతంలోనే సమాధి చేయబడేవారు. అందరి కంటే ముందుగా ఆ ప్రాంతంలో ఉస్మాన్ బిన్ మజ్ఊన్ రజి సమాధి చేయబడ్డారు. ఉస్మాన్ రజి ఇస్లాం ప్రారంభకాలపు ముసల్మానులలో ఒకరు. వారు ఎంతో పవిత్ర స్వభావంను మరియు దైవభక్తిని, సూఫీ తత్వంను కల్గియుండేవారు. ముసల్మానుడిగా మారిన తరువాత వారు ఒకసారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో " హుజూర్ ! మీరు నాకు అనుమతి ఇచ్చినచో నేను పూర్తిగా సన్యాశం తీసుకొని, భార్య పిల్లలను వీడి, ఏకాంతంలో ఉంటూ కేవలం దైవారాధనల కోసమే నా జీవితాన్ని అంకితం చేయాలను కుంటున్నాను " అని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (స) అనుమతించలేదు. అదే విధముగా కొందరు ప్రపంచాన్ని వీడకుండా అధికముగా ఉపవాసాలను పాటిస్తూ మరియు నమాజ్‌లకే ఎక్కువ సమయాన్ని కేటాయించడం వలన వారి సంబంధితుల హక్కులపై ప్రభావం పడుతుండేది. అలాంటి వారిని ఉద్దేశించి కూడ హుజూర్ (స) ఇలా తెలిపారు. మీరు దేవుని హక్కును దేవుని చెల్లించండి. భార్య పిల్లల హక్కులను భార్య పిల్లలకు చెల్లించండి. అతిథుల హక్కులను అతిథులకు చెల్లించండి. మీపై మీకు ఉన్నటు వంటి హక్కులను కూడ మీరు చెల్లించుకోండి. ఎందుకనగా ఈ హక్కులన్నింటిని అల్లాహ్ తాలాయే నిర్దేశించాడు. కావున వీటిని చెల్లించడం కూడ ఆరాధనయే అనబడుతుంది. " ఈ హక్కుల చెల్లింపు కూడ ఆరాధనలుగానే పరిగణించ బడుతాయి. " మొత్తానికి హుజూర్ (స) ఉస్మాన్ బిన్ మజ్ఊన్ రజికు ప్రపంచాన్ని వీడడానికి అనుమతిని ఇవ్వలేదు. ఇస్లాం ఏకాంతం, సన్యాసితత్వంను అనుమతించదని తెల్పుచూ తమ సమాజీకులను ధార్మికత మరియు ప్రాపంచికతలో మధ్యే మార్గన్ని అనుసరించాలని ఆదేశించారు. ఉస్మాన్ బిన్ మజ్ఊన్ రజి గారి మరణం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చాలా బాధను కల్గించింది. ఒక కథనములో " వారి మరణం తరువాత హుజూర్ (స) వారి నుదుటిపై ముద్దు పెట్టారని, ఆ సమయంలో హుజూర్ (స) కళ్ళలో కన్నీళ్ళు తిరిగాయని, వారిని సమాధి చేసిన తరువాత హుజూర్ (స) వారి తల భాగంలో గుర్తుకోసం ఒక రాయిని నాటినారని, అదే విధముగా అప్పుడప్పుడు జన్నతుల్ బఖీకి వెళ్ళి హుజూర్ (స) వారి కోసం దుఆ చేసేవారని " పొందుపర్చడం జరిగింది. మదీనాలో మృతి చెందిన ముహాజిర్లలో ఉస్మాన్ రజి మొదటి వ్యక్తి. " **(సీరత్‌ఖాతమున్నబియ్యీన్ (స) పేజి 462-463).**

ఇప్పుడు నేను జీ అమ్ర్ యుద్ధంను గూర్చి లేదా బనీ ఘత్ఫాన్ యుద్ధంను గూర్చి ప్రస్తావించుతాను. ఘత్ఫాన్ తెగకు చెందిన బనూ సఅలబ మరియు బనూ ముహారిబ్ ఉపశాఖల వారు జీ అమ్ర్ ప్రాంతంలో ఏకమైనట్లు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కు సమాచారం అందినది. ఈ జీ అమ్ర్ అనేది ఘత్ఫాన్ ప్రాంతంలోని ఒక గ్రామం. వారు మదీనా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాలపై దాడులు చేయాలనే ఉద్దేశంతో ఏకమైనారు. వారందరిని ఒకేచోట ఏకం చేయడం, ముసల్మానులకు వ్యతిరేకముగా రెచ్చగొట్టడం వంటివన్నియు బనూ ముహారిబ్ తెగకు చెందిన దుఉషూర్ బిన్ హారిస్ వ్యక్తి చేసేవాడు. ఈ వార్త రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చేరడంతోనే ప్రజలను సిద్ధంకమ్మని ఆదేశించారు. ఆపై 450 అనుచరలతో కూడిన సైన్యాన్ని తీసుకొని మదీనా నుండి బయలుదేరినారు. ముసల్మానుల వద్ద కొన్ని గుర్రాలు కూడ ఉన్నాయి. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజిను తమ ప్రతి ప్రతినిధిగా నియమించారు. **(సీరతుల్ హలబియా, సంపుటి 2, పుట 290,దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (సబీలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 4, పేజి 176, దారుల్‌కుతుబుల్ ఇల్మియత్)**

హిజ్రి 3వ సంవత్సరం రబీఉల్ అవ్వల్ మాసంలో ఈ ఘత్ఫాన్ యుద్ధం జరిగింది. రబీఉల్ అవ్వల్ మాసపు 12 తేదిన హుజూర్ (స) ఈ యుద్ధం కోసం బయలుదేరినారు. 11 రోజుల పాటు మదీనా ప్రజలకు హుజూర్ (స) సాన్నిహిత్యం నుండి దూరంగా ఉండే భారాన్ని భరించవలసి వచ్చింది. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం రబీఉల్ అవ్వల్ మాసపు 24వ తేదిన మదీనాకు తిరిగి వచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఘత్ఫాన్ ప్రజలను అణిచి వేయడం కోసం ఘత్ఫాన్ ప్రాంతంలోనే బస చేశారు. ఆ బస చేసిన ప్రాంతం పేరు జీ అమ్ర్. అందుకే ఈ యుద్ధానికి జీ అమ్ర్ యుద్ధమని, ఘత్ఫాన్ తెగ వలన బనూ ఘత్ఫాన్ యుద్ధం అని పేరు పెట్టారు. **(సీరతుల్ హల్బియా సంపుటి 2, పుట 290, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ ) ( సేకరణ దాయిరే మఅరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, సంపుటి 6, పుట 367-368, మక్తబ దారుల్ మఅరిఫ్ లాహోర్)**

అన్యారాధులు ఏకం కావడానికి భిన్నముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయలుదేరిన వివరాలు ఈ విధముగా ఉన్నాయి. మదీనా నుండి బయలుదేరిన తరువాత అనుచరులకు (రజి) జుల్ ఖస్స ప్రాంతంలో బనూ సఅలబ తెగకు చెందిన ఒక వ్యక్తి కలిసాడు. ఈ జుల్ ఖస్స అనే ప్రాంతం రబజాకు వెళ్ళే మార్గంలో మదీనా నుండి 24 మైళ్ళ దూరంలో ఉన్నది. ఆ వ్యక్తి పేరు జబ్బార్. అనుచరులు ఆవ్యక్తిని బంధించారు. ఆపై ఎక్కడికి వెళ్ళుతున్నావు? అని అడిగారు. అందుకు అతడు నేను యస్రబ్‌కు జీవనోపాధికై పనుల కోసం వెళ్ళుచున్నాను అని సమాధానం ఇచ్చాడు. అందుకు అనుచరులు ఆ వ్యక్తిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకవచ్చారు. అతడు తన జాతి ప్రజల స్థితిగతులను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంలకు తెలియజేశాడు. హుజూర్ (స) అతనికి ఇస్లాం సందేశం అందించగా, అతడు వెంటనే ఇస్లాంను స్వీకరించి ముసల్మానుడైనాడు. ఆ వ్యక్తికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ సఅలబ మరియు బనూ ముహారిబ్ తెగలతో యుద్ధం చేయడానికి వెళ్ళుచున్నారని తెలియగా, ఆ వ్యక్తి హుజూర్ (స) సన్నిధిలో ఈ విధముగా విన్నవించుకున్నాడు. ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు మీ ముందుకు ఎన్నడు రాలేరు. ఒకవేళ మీరు వస్తున్నట్లుగా వారికి తెలిసినచో వారు పారిపోయి ఎత్తైన కొండలపైన తల దాచుకుంటారు. నిస్సందేహముగా వారు మదీనా చుట్టు ప్రక్కల ప్రాంతాలపై దాడులు చేయాలని నిశ్చయించుకున్నారు. కాని వారు ముసల్మానులకు ఎదురెదురుగా నిలబడి పోరాడలేరు. ఆపై " నేను కూడ మీతో పాటు వస్తాను " అని అన్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని బిలాల్ రజికు అప్పగించారు. ఆ వ్యక్తి ముసల్మానులను మరొక మార్గం ద్వారా తీసుకొని బయలుదేరినాడు. చివరికి వారి ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి ప్రజలు ఇస్లామీయ సైన్యం వస్తుందని తెలుసుకోని అక్కడి నుండి పారిపోయారు. ఎత్తైన కొండలపై తల దాచుకున్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంకా ముందుకు వెళ్ళుతూ జీ అమ్ర్ పేరు గల చెలిమ వద్దకు చేరుకొని అక్కడే బస చేశారు. అనుకోకుండా అక్కడ చాలా పెద్ద భారివర్షం కురిసింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంల మరియు అనుచరుల (రజి) ల దుస్తువులు తడిచిపోయాయి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తడిసిన దుస్తువులను ఒక చెట్టుపై వేసి ఎండబెట్టారు. ఆపై ఒక చెట్టు క్రింద విశ్రాంతి తీసుకుంటున్నారు. అనుచరులు తమ తమ పనులలో నిమగ్నమై ఉన్నారు. ఇక్కడే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చాలనే అపవిత్రమైన ప్రయత్నం జరిగింది. ఈ విషయంను గూర్చి ఈ విధముగా పేర్కొనబడింది. ఇక్కడే ఖడ్గాన్ని తీసిన ఘటన జరిగింది. ఎంతైన కొండలపై తల దాచుకున్న ఆ అన్యారాధులు పై నుండి హుజూర్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కదలికలన్నింటిని గమనిస్తూనే ఉన్నారు. ఆ అన్యారాధులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకచోట ఒంటరిగా విశ్రాంతి తీసుకోవడానికి గమనించి తమ నాయకుడైన దుఉ షూర్ వద్దకు చేరుకున్నారు. ఆ వ్యక్తి వారందరిలో చాలా ధైర్యవంతుడు. అన్యారాధులు అతనితో ఇలా అన్నారు. ఇప్పుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇప్పుడు మీరు వారిని హతమార్చు బాధ్యతను నెరవేర్చుము. మరొక కథనములో ఈ విధముగా గలదు. దుఉషూర్ స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అక్కడ ఒంటిరిగా విశ్రాంతి తీసుకొనుచుండగా చూసినప్పుడు " ఒకవేళ నేను ఇప్పుడు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చనిచో దేవుని ప్రమాణం వారు నన్ను నాశనం చేస్తారు " అని పలికాడు. మొత్తానికి ఈ దుఉషూర్ ఖడ్గాన్ని చెతపట్టుకొని బయలుదేరినాడు. నేరుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తల వద్దకు చేరుకొని నిలబడినాడు.

ఆపై ఒక్కసారి అతడు హుజూర్ (స)ను ఉద్దేశించి ఇలా అన్నాడు. ఈ రోజు లేదా ఇప్పుడు నిన్ను నా చేతిలో నుండి ఎవరు కాపాడుతారు?. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పూర్తి మనశ్శాంతితో "అల్లాహ్‌యే నన్ను నీ నుండి కాపాడుతాడు. " అని సమాధానం ఇచ్చారు. అందుకు అతడు నెలపై కూలిపోయాడు. అతని చేతిలోని ఖడ్గం కూడ క్రిందపడిపోయింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే అతడి ఖడ్గాన్ని చేతపట్టుకొని అతనిని ఇలా అడిగారు. " ఇప్పుడు నిన్ను నా నుండి ఎవరు కాపాడుతారు?. అందుకు దుఉషూర్ " **లా అహదున్ వ అనా అష్‌హదు అన్న ల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అన్న ముహమ్మదన్ రసూలుల్లాహి వల్లాందీహి లాఆ ఉకస్సిరు అలైక జమీఅన్ అబద.** " అనగా ఎవరు లేరు. ఇప్పుడు ఎవరు కూ నన్ను కాపాడలేరు. అల్లాహ్ తప్ప మరోక ఆరాధ్యుడు లేడు అని నేను సాక్ష్యమిస్తున్నాను. అతడే సత్యం. ముహమ్మద్ అల్లాహ్ సందేశహరులు. అల్లాహ్ ప్రమాణం! భవిష్యత్తులో ఎన్నడు నేను మీకు వ్యతిరేకముగా ప్రజలను (రెచ్చగొట్టను) ఏకం చేయను. అని పలికాడు. అతడు ఈ వాగ్దానం చేశాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ఖడ్గాన్ని అతని చేతికే ఇచ్చారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. దుఉషూర్ హుజూర్ (స)తో ఇలా విన్నవించుకున్నాడు. అల్లాహ్ ప్రమాణం! మీరు (స) ఉపకారం చేయుటలో నాకు చాలా గొప్పవారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానం ఇచ్చారు. **అనా అహఖ్ఖు బిజాలిక మిన్‌క అనగా నేను ఈ విషయంలో నీ కంటే ఎక్కువ ఉపకారం చేయువాడను.** ఆ తరువాత దుఉషూర్ తన జాతి ప్రజల వైపు తిరిగివచ్చాడు. కాని అప్పటికే అతని పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కావున అతడు తమ జాతి ప్రజలకు ప్రచారం చేయసాగాడు. దుఉషూర్ స్వయముగా తన విషయంలో ఏం జరిగింది? తను ఎలా పడిపోయాడు? అని తానుగా తెలియపర్చినాడు. అతడు పడిపోవు ఘటనను ఇలా పేర్కొన్నాడు. నేను అక్కడ చాలా పొడువైన వ్యక్తిని చూశాను. అతడు ఒక్కసారిగా నన్ను వెనకకు నెట్టివేశాడు. నేను వెనుకకు పడిపోయాను. అతడు చేతితో నెట్టివేయగా నేను వెనకకు పడిపోయాను. అప్పుడు నేను అతడు మానవుడు కాదు అని అర్థం చేసుకున్నాను. అతడు దేవదూత. అందుకే నేను వెంటనే అల్లాహ్ తప్ప మరోక ఆరాధ్యుడు లేడు, అతడే సత్యం మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంల అల్లాహ్ యొక్క సందేశహరులు అని సాక్ష్యమిచ్చాను. మరల వాగ్దానం చేశాడు. అల్లాహ్‌ప్రమాణం! నేను వారికి వ్యతిరేకముగా ఎన్నడు ఎలాంటి కదలికలు చేయను. ఆ తరువాత నుండి అతడు తన జాతి ప్రజలకు ఇస్లాం సందేశాన్ని అందించసాగాడు. అల్లాహ్ తాలా కూడ అతని ద్వారా అనేక మంది ప్రజలకు మార్గదర్శకం చేశాడు. మొత్తానికి ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరిగి వచ్చారు. ఎక్కడ కూడ ఎలాంటి యుద్ధం జరుగలేదు. ఈ యుద్ధం కోసం హుజూర్ (స) 11 రోజుల పాటు మదీనా నుండి బయటే ఉన్నారు. మరొక కథనము ప్రకారం 15 రోజుల పాటు మదీనా నుండి బయట ఉన్నారు. అబూబకర్ రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నజద్‌లో సఫర్ మాసం మొత్తం బస చేశారు. మొత్తానికి ఇవి విభిన్న కథనాలు. ఏదిఏమైనప్పటికి కొన్ని రోజుల ప్రయాణం మాత్రమే.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఖడ్గంతో దాడి చేయు ఘటనను పైన పేర్కొనబడిన ఘటనను, హుజూర్ (స)పై హత్యాయత్నం జరిగిన ఘటనను జాతుర్రికాఅ యుద్ధంలో జరిగిన ఘటనగా కొందరు ఉలమాలు పేర్కొంటారు. దానిని ఒకే ఘటనగా అంగీకరించడం జరిగింది. కాని అనేక మంది పరిశీలకులు ఇవి రెండు ఘటనలు, వేరు వేరు యుద్ధాలకు చెందినవి అని పేర్కొన్నారు. జాతుర్రికాఅ యుద్ధ సమయంలో హత్యాయత్నం చేయు వ్యక్తి పేరు గౌస్ అని పేర్కొనడం జరిగింది. అతని గూర్చికూడ అతడు ఇస్లాం ను స్వీకరించినట్లుగా పేర్కొన్నారు. మరి కొందరు అతడు ఇస్లాంను స్వీకరించలేదు అని పేర్కొన్నారు. మొత్తానికి అతడు భవిష్యత్తులో ఎన్నడు కూడ హుజూర్ (స)తో యుద్ధం చేయనని వాగ్దానం చేసినట్లు గలదు. ఇది బుఖారికి చెందిన కథనం. **(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 290, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 176, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ ) ( సీరతు ఇన్సైక్లోపీడియా, సంపుటి 6, పుట 71, మక్తబ దారుల్ మఅరిఫ్) (షరఅ జర్కాని, సంపుటి 2, పుట 381-382, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (సహి బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వాతు ర్రికాఅ హదీస్ 4136)**

ఈ మధ్యకాలంలో జరిగిన మరొక ఘటన ఏమిటనగా, హజ్రత్ రుఖియా (రజి) మృతి చెందారు. మరియు హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ రజి గారి వివాహం జరిగింది. ఈ ఘటనలకు చెందిన వివరణలు ఈ విధముగా ఉన్నాయి. ఈ కథనాన్ని అబ్దుల్లాహ్ బిన్ ముక్‌నిఫ్ బిన్ హారిస అన్సారి ఇలా పేర్కొన్నాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధం కోసం బయలు దేరినప్పుడు అనారోగ్యముతో ఉన్నటు వంటి తమ కుమార్తే హజ్రత్ రుఖియా రజి మంచి చెడులు చూసుకోవడం కోసం హజ్రత్ ఉస్మాన్ రజిను ఉండమని చెప్పారు. అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బదర్ యుద్ధంలో విజయాన్ని అందించినప్పుడు ఆ విజయ శుభవార్తను తీసుకొని హజ్రత్ జైద్ బిన్ హారిసా రజి మదీనాకు చేరుకున్న రోజున వారు (రజి) మృతి చెందారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ రజికు బదర్ యుద్ధ సంపదలో నుండి భాగాన్ని కూడ ఇచ్చారు. వారి భాగం కూడ బదర్ యుద్ధంలో పాల్గొన్న వారితో సమానంగా ఉంది. హజ్రత్ రుఖియా (రజి) మృతి చెందిన తరువాత తమ రెండవ కుమార్తే అయినా హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ (రజి)ను హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజికు ఇచ్చి వివాహం జరిపించారు. **(అత్తభ్భాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, భాగం 3, పేజి 41, జికర్ ఇస్లాం, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)**

హజ్రత్ అబూహురైరహ్ రజిఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ ద్వారం వద్ద హజ్రత్ ఉస్మాన్ రజిను కలిసారు. ఆపై " ఉస్మాన్ ఇతడు జిబ్రాయిల్! రుఖియా రజి కు నిర్ణయించిన హఖ్ మెహర్ ప్రకారం, ఆమే పట్ల నీవు చూపించిన ఉత్తమ వ్యవహారం కారణంగా అల్లాహ్ తాలా ఉమ్మేకుల్సూమ్ రజి వివాహంను నీతో జరిపించినట్లుగా ఇతడు నాకు తెల్పినాడు." అని అన్నారు. (సునన్ ఇబ్నే మాజా, ఇఫ్తతహల్ కితాబు ఫజల్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హు, హదీస్ సంఖ్య 110) రుఖియాకు నిర్ణయించిన హఖ్ మెహర్ ప్రకారమే నీతో నిఖా చేశాడు. అనగా రెండవ కుమార్తే వివాహంను కూడ అల్లాహ్ తాలాఆ హజ్రత్ ఉస్మాన్ రజితో జరిపించమని తెల్పినాడు.

హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్మే కుల్సూమ్ వివాహంను హజ్రత్ ఉస్మాన్ రజితో జరిపించినప్పుడు హుజూర్ (స) హజ్రత్ ఉమ్మే అయిన్ రజి తో "నా కుమార్తే ఉమ్మే కుల్సూమ్‌ను తయారు చేసి ఉస్మాన్ రజి ఇంట్లో అప్పగించిరమ్ము. ఆ తరువాత దప్పుతో చప్పుడు చేయుము" అని అన్నారు. కావున అలాగే ఆచరించారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడు రోజుల తరువాత హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ రజి ఇంటికి వెళ్ళారు. ఆపై ఇలా అడిగారు. ఓనా ప్రియమైన కుమార్తే! నీవు నీ భర్తను ఎలా అర్థం చేసుకున్నావు?. ఉమ్మే కుల్సూమ్ "వారు చాలా ఉత్తములై భర్త" అని సమాధానం ఇచ్చారు. **(సీరత్ అమీరుల్ మోమినీన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి షఖ్‌సియ్యతు వ అసరహు, అలీ ముహమ్మద్ సలాబి, పేజి 41, అల్ ఫసలుల్ అవ్వల్, జున్నూరైయిన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి బైయినా మక్కతు వల్ మదీనతు, జౌజహా మిన్ ఉమ్మే కుల్సూమ్ సన్ హి|జ 3, దారుల్ మఅరూఫతు, బెహ్‌రూత్ 2006)**

హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ రజి హజ్రత్ ఉస్మాన్ రజి వైవాహిక జీవితంలో హి|జ్రి 9వ సం॥ వరకు ఉన్నారు. ఆ తరువాత వారు కూడ అనారోగ్యమునకు గురి అయ్యి మృతి చెందారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జనాజ నమాజ్‌ను చదువించారు. మరియు వారి సమాధి వద్దే కూర్చుండిపోయారు. హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ రజి సమాధి వద్ద, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్నులలో నుండి కన్నీరు కారుచుండగా కూర్చొని ఉండగా చూశారు. **(సీరతు అమీరుల్ మోమినీన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ షఖ్‌సియ్యతువ అసరహు, అలీ ముహమ్మద్ స్సలాబి పేజి 42, అల్ ముజుసు స్సాలిస్ : ములాజిమతు లిన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం ఫీ మదీనాతు / వఫాతు కుల్సూమ్ దారుల్ మాఅరుఫతు బెహ్‌రూత్ 2006)**

బుఖారికి చెందిన మరొక కథనములో ఈ ఘటన ఈ విధముగా పొందు పర్చబడింది. హిలాల్ గారు హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహ్ తాలా అన్‌హును ఆధారం చేసుకొని ఈ విధముగా తెలిపారు. వారు ఇలా తెలిపారు. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తే జనాజలో పాల్గొన్నాము. వారు ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి వద్ద కూర్చొని ఉన్నారు. ఆ సమయంలో హుజూర్ (స) కన్నుల వెంట కన్నీరు కారుతుండగా నేను చూశాను. **(సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్, బాబ్ మన్ యద్‌ఖుల్ ఖబరుల్ మరఅతు హదీస్ సంఖ్య 1342)**

మరొక కథనములో ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ రజి మృతిపై ఇలా అన్నారు. ఒకవేళ నాకు మూడవ కుమార్తే ఉన్నచో ఆమే వివాహం కూడ ఉస్మాన్ తోనే జరిపించేవాడిని.

**(అత్తభ్భాతుల్‌కుబ్రా లి ఇబ్నే సఅద్, భాగం 3, పుట 41, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)**

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకచోటు నుండి వెళ్ళుచుండగా అక్కడ హజ్రత్ ఉస్మాన్ రజి కూర్చొని ఉండడాన్ని చూశారు. వారు హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ రజి బిన్త్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతిని గుర్తుచేసుకొని ఏడుస్తున్నారు. కథకుడు ఇలా తెలిపాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా హుజూర్ (స) ఇద్దరు మిత్రులు అనగా హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలు కూడ ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అడిగారు. ఓ ఉస్మాన్ ! నీవు ఎందుకు ఏడుస్తున్నావు?. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం! మీతో నాకు ఉన్నటు వంటి అలుదు అనే బంధం తెగిపోయిందనే బాధతో ఏడుస్తున్నాను. అప్పుడు

హుజూర్ (స) ఏడువకుము!. నా ప్రాణాలు తమ ఆధీనంలో ఉన్నటు వంటి ఆ అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ నాకు 100 మంది కుమార్తేలు ఉన్నా,వారు ఒక్కొక్కరిగా మృతి చెందినా కూడ, చివరికి 100లో ఒక్కరు మిగలకున్నా కూడ నేను ప్రతి ఒక్కరి తరువాత మరొకరి వివాహంను నీతోనే జరిపించేవాడిని. **(కంజుల్ ఆమాల్, భాగం 13, పుట 21, కితాబుల్ ఫజాయిల్, ఫజాయిలు స్సహాబతు, ఫజాయిలు జున్నూరైయిన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ , హదీస్ సంఖ్య 36201, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్'రూత్ 2004)**

మొత్తానికి ఇరువైపుల నుండి తమ అభిమానం మరియు అనుబంధాన్ని వ్యక్త పర్చుటకు ఇదొక విధానం. హజ్రత్ ఉస్మాన్ రజికు ఇక అల్లుడు అనే సంబంధం ముగిసిపోయింది కదా! అని బాధ ఉండెను. కాని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనస్ఫూర్తిగా ఓదార్చుతూ, బంధుత్వం కొనసాగుతుంది. నీవు ఏమాత్రం బాధ పడకుము అని నమ్మకాన్ని కల్పించారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ వివాహంను గూర్చి సీరత్ ఖాతమున్నబియ్యీన్(స)లో ఈ విధముగా పేర్కొన్నారు: " రుకియా బిన్తె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్: బిన్ అఫ్ఫాన్ రజి గారి శ్రీమతి..... మృతి చెందిన తరువాత ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ రెండవ కుమార్తే అయినా ఉమ్మే కల్సూమ్ రజి గారి వివాహం హజ్రత్ ఉస్మాన్ రజిగారితో జరిపించారు. హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ రజిగారు హజ్రత్ ఫాతిమా రజి కంటే పెద్దవారు మరియు రుకియా గారి కంటే చిన్నవారు. ఈ కారణం చేతనే హజ్రత్ ఉమర్ రజి గారు " జ్జునూరైన్ " రెండు తెజస్సులు గలవారు అని పిలువబడేవారు. ఉమ్మే కుల్సూమ్ రజి గారి ఈ నిఖా రెండవ నిఖా. ఎందుకనగా వీరికి మరియు వీరి సోదరి అయినా రుకియాల నిఖా ప్రారంభకాలంలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పిన్నాన్న అబూ లహబ్ యొక్క ఇద్దరు కుమారులతో జరిపించారు. కాని అప్పగింతాల కార్యక్రమము కన్న ముందే మత విభేధాల కారణంగా వారు ఆ నిఖాల (సంబంధాల)ను రద్దు చేసుకున్నారు. ఆ తరువాత ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రకియా రజి గారి వివాహంను హజ్రత్ ఉస్మాన్ రజితో జరిపించారు. కాని రుకియా రజి మృతి చెందిన తరువాత ఉమ్మే కుల్సూమ్ రజిను హజ్రత్ ఉస్మాన్ రజి ఇచ్చి వివాహం చేశారు. కాని దురదృష్టకరం ఏమిటనగా ఆ ఇద్దరు రాజకుమార్తేల సంతానం ముందుకు సాగలేదు. ఎందుకనగా ఉమ్మే కుల్సూమ్ రజికు సంతానం కలుగక ముందే మృతి చెందారు. మరియు రుకియా రజి గారి కుమారుడు అబ్దుల్లాహ్ 6 సంవత్సరాల వయస్సులో మృతి చెందాడు. ఉమ్మే కుల్సూమ్ రజి గారి వివాహం హిజ్రి 3వ సంవత్సరం రబీఉల్ అవ్వల్ మాసంలో జరిగింది. " **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పేజి 463-464)**

ఈ మధ్య కాలంలో చోటు చేసుకున్న ఘటనలలో బుహరాన్ యుద్ధం కూడ ఒకటి. ఈ యుద్దాన్ని బుహరాన్ యుద్ధమని కాకుండా ఫురూ యుద్దమని, బనూ సులైమ్ యుద్ధమని కూడ పిలుస్తారు. బుహరాన్ ఫురూ లోయకు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి హిజాజ్ ప్రాంతీయుల ఒక ఖనిజ సంపద. మరియు ఈ ఫురా లోయ ప్రాంతం మదీనా నుండి 96 మైళ్ళ దూరంలో ఉన్నది.

బనూ సులైమ్‌కు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో బుహ్'రాన్ ప్రాంతంలో ఏకమైనట్లు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారం అందినది. వెంటనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మే మక్తూమ్ రజిను మదీనాలో తమ ప్రతినిధిగా నియమించారు. మరొక కథనములో హజ్రత్ ఉమర్ రజిను తమ ప్రతినిధిగా నియమించినట్లు గలదు. మొత్తానికి హుజూర్ (స) 300 మంది అనుచరుల (రజి)తో కూడిన సైన్యాన్ని తీసుకొని బుహరాన్ వైపు బయలుదేరినారు. కాని హుజూర్ (స) ఎక్కడికి వెళ్ళుతున్న విషయాన్ని ఎవరికి తెలియనియకుండా జాగ్రత పడ్డారు. ఇస్లామీయ సైన్యం బుహ్'రాన్‌కు ఒక రాత్రి దూరంనకు చేరుకోగా వారికి అక్కడ బనూ సులైమ్ తెగకు చెందిన ఒక వ్యక్తి కనిపించాడు. అతడు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అక్కడ ఉన్నటు వంటి సైన్యం చెల్లాచెదురైనట్లుగా తెలిపాడు. అప్పుడు ఆ వ్యక్తిని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరుడికి అప్పగించారు. ఆపై ముందుకు వెళ్లారు. చివరికి బుహరాన్‌కు చేరుకున్నారు. హుజూర్ (స)కు అక్కడ ఎవరు కనిపించలేదు. ఎందుకనగా అందరు తమ తమ నివాసాల వైపు పారిపోయారు. కావున ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి మదీనాకు వచ్చారు. అక్కడ ఎలాంటి యుద్ధం జరుగలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ యుద్ధం కోసం జమాది ఉల్ అవ్వల్ మాసపు 6వ తేదిన మదీనా నుండి బయలుదేరినారు. అలా 10 రాత్రులు బయట గడిపిన తరువాత హుజూర్ (స) 16వ తేది జమాఅది ఉల్ అవ్వల్ మాసంలో మదీనా చేరుకున్నారు. ఇందుకు భిన్నముగా ఇబ్నే ఇస్'హాఖ్ ఇలా పేర్కొన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌లకు చెందిన వ్యాపార బృంధాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలలోనే హుజూర్ (స) బుహరాన్‌కు చేరుకున్నారు. ఈ బుహ్'రాన్ హిజాజ్‌లోని ఫురూ లోయకు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ఒక ప్రాంతం. ఈ క్రమంలో హుజూర్ (స) అక్కడే రబీఉస్సాని మరియు జమాదిఉల్ అవ్వల్‌కు చెందిన రెండు నెలలు బస చేశారు. ఆ తరువాత హుజూర్ (స) మదీనాకు తిరిగి వచ్చారు. ఆ మధ్య కాలంలో ఎలాంటి యుద్ధం జరుగలేదు. **(షరఅ జర్కాని అలల్ మవాహిబ్ లిద్దునియా, సంపుటి 2, పుట 382-383, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1996) ( సీరత్ ఇబ్నే హాషిమ్, పేజి 513, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2001) ( ప్రాంగ్ సీరత్, పేజి 226, జవార్ అకాడమి, కరాచి 2003)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు బుహరాన్ యుద్ధంను గూర్చి ఈ విధముగా పేర్కొన్నారు. " జీ అమ్ర్ యుద్ధం జరిగి ఎక్కువ రోజులు కాకముందే అనగా హిజ్రి 3వ సంవత్సరం రబీఉల్ అవ్వల్ చివరిలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బనూ సులైమ్ వారు మరల బుహరాన్ ప్రాంతంలో ఏకమై మదీనాపై దాడిచేయుటకు చాలా పెద్ద సంఖ్యలో ఏకమైనట్లు భయంకరమైన సమాచారం అందినది. వారికి తోడుగా ఖురైష్‌లకు చెందిన ఒక బృంధం కూడ ఉన్నది అని కూడ తెలిసింది. హుజూర్ (స) ఏమి చేయాలో తోచక వెంటనే మరల అనుచరుల సమూహాన్ని తీసుకొని మదీనా నుండి బయలుదేరినారు. కాని అరబ్‌కు చెందిన ఈ రాబంధులు తమ ప్రత్యర్థి నిర్లక్ష్యముగా, అజాగ్రతగా ఉన్న సమయంలో మెరుపుదాడి చేయాలనే దుర్బిద్ధి గల వారు హుజూర్ (స) సైన్యంతో వస్తున్నారనే విషయాన్ని తెలుసుకొని నలుదిక్కులకు పారిపోయారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొంత కాలం అక్కడే ఉండి తిరిగి వచ్చారు.

బనూ సులైమ్ మరియు ఘత్ఫాన్‌లు ఇలా పదే పదే మదీనాపై దాడులు చేయాలని ప్రయత్నించడం మరియు ఒక చోట ఏకం కావడం వంటి అంశాలను చూసినచో మనకు తెలియునదేమనగా, ఎడారి ప్రాంతంలో ఉండే ఈ ఆటవికులు మరియు యుద్ధ కుయుక్తులు తెలిసిన తెగలు ఇస్లాంకు తీవ్ర శత్రువులుగా మారిపోయారు. ఏ చిన్న అవకాశం దొరికిన కూడ ముసల్మానులను నాశనం చేయాలని రాత్రింభవళ్ళు చింతనతో వేచి యున్నారు. కావున అట్టి పరిస్థితులలో ముసల్మానుల స్థితిగతులు ఏ స్థాయిలో ఉంటాయో ఆలోచించండి. ఆ కాలంలో వారు ఎలా రోజులను గడిపారో ఆలోచించండి. ఒకవైపు మక్కాకు చెందిన ఖురైష్‌లు. వారిని ఇస్లాం శత్రుత్వం మరియు బదర్ యుద్ధపు పరాజయం మరియు దాని ప్రతీకారపు ఆలోచనలు వారిని అంధులను చేశాయి. వారందరు ఖాన కఅబాకు ఉన్నటు వంటి పరదాలను చుట్టుకొని ఇస్లాంను నామ రూపాలు లేకుండా చేసేంత వరకు విశ్రాంతి తీసుకోమని ప్రమాణాలు చేస్తున్నారు. మరోవైపు అరబ్‌కు చెందిన ఈ ఎడారి ప్రాంతపు పాశవిక తెగలవారు. వీరిని ఖురైష్‌ల రెచ్చగొట్టే ప్రసంగాలు మరియు ఇస్లాం పట్ల వారికి ఉన్నటు వంటి శత్రుత్వం వారిని ముసల్మానుల రక్తాన్ని త్రాగాలనిపించే విధముగా చేసింది. కావున వారిని చూడండి. బదర్ యుద్ధం తరువాత కొన్ని నెలలోనే హుజూర్ (స) కు ఎన్ని సార్లు ఈ పాశవీకులను, ఆటవీకులను ఎదుర్కొని తమను తాము రక్షించుకోవడానికి ప్రయాణించవలసి వచ్చిందో చూడండి. సర్ విలియం ముయూర్ కూడ ఇలా వివరించాడు. ఆ రోజులు తీవ్రమైన ఎండలు గల రోజులు. ఎండలు కూడ అరబ్‌లోని ఎడారులలో అత్యంత తీవ్రమైన ఎండలు.

ఒకవేళ దేవుని ప్రత్యేక సహాయ సహకారాలు లేకున్నచో మరియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుచూపు ముసల్మానులను ఎల్లప్పుడు చురుకుగా, అప్రమత్తముగా ఉండునట్లు చేసింది. హుజూర్ (స) శత్రువు మూకలు దాడులు చేయడానికి ముందే వారి పారిపోయే విధముగా వ్యూహాలు రచించనిచో ఆ రోజులలో ముసల్మానుల వినాశనంలో ఏమాత్రం సంకోచం ఉండేది కాదు. ఇవి కేవలం బాహ్యామైన ఆపదలు మాత్రమే. అంతర్గత సమస్యలు కూడ తక్కువేమి కావు. మదీనాలో ముసల్మానులతో దాంబికులు కలిసి మెలసి ఉండేవారు. వారిని నిప్పులు కక్కే విష సర్పాలు అనడంలో కూడ ఏ మాత్రం అతిశోయొక్తి కాదు. వారే కాకుండ ద్రోహులు, కుట్రలు కుతంత్రాలకు పాల్పడే యూదులు కూడ ఉన్నారు. వారి శత్రుత్వం అన్ని హద్దులను దాటిపోయింది. అల్లాహ్! అల్లాహ్! ఆ ప్రారంభ కాలపు ముసల్మానుల కోసం ఇవి ఎంతటి భయంకరమైన రోజులో. స్వయముగా

**అహ్'దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

**అహ్'దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్ఖియామ్, ఫసలుస్సాలిస్)

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

వారి నోటి పలుకుల ద్వారనే వినండి. ఉబై బిన్ కఅబ్ ఇలా ఉల్లేఖించాడు. ఆ కాలంలో అనుచరుల స్థితి ఎలా ఉండేదనగా, భయంతో రాత్రివేళలో ఆయుధాలను ప్రక్కన పెట్టుకొని పడుకునేవారు. పగలు కూడ ఎల్లప్పుడు ఆయుధాలను ధరించి ఉండేవారు. ఎక్కడైన ఎప్పుడైన దాడి జరుగవచ్చుననే భయం ఉండేది. అల్లాహ్ తప్ప మరెవరికి భయపడకుండా మనం శాంతియుతముగా జీవించు కాలం వచ్చు వరకు ప్రాణాలతో ఉంటామో? లేదో ? అని అనుచరులు పరస్పరం మాట్లాడుకునే వారు. ''

ఈ పదాలలో చూడండి ఎంతటి నిస్సహాయత, ఎంతటి ఆందోళనకరమైన స్థితి. శాంతియుతమైన జీవితం కోసం ఎంతగా తపించిపోయేవారో చూడండి. ప్రతి న్యాయబద్ధుడు ఆ పరిస్థితులను అంచనా వేయగలడు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పేజి 464-465)

ప్రస్తుతం కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకించి ఫలస్తీన్‌లలో ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి.

జైద్ బిన్ హారిసా అనే ఒక యుద్ధం కూడ గలదు. దాని వివరాలు ఇలా ఉన్నాయి. బనూ సులైమ్ తోక ముడవడం, బనూ ఖైనుఖాను వెలివేయడం, సవీఖ్ యుద్ధం నుండి అబుసుఫ్యాన్ పారిపోడం, బనూ ఘత్ఫాన్ యుద్ధంలో బనూ సఅలబ మరియు ముహారిబ్ తెగలు పారిపోవడం వంటి సంఘటనలు సైనిక బలంను గూర్చి అనగా మదీనాలో ముస్లిం సైన్యం అభివృద్ధిచెందుతున్న విషయాన్ని మరియు శక్తిని గూర్చి తెలుపుతున్నాయి. అన్నింటిని మించి బదర్ యుద్ధంలో విశ్వాసులకు విజయం అవిశ్వాసులకు అపజయం, అవమానం వలన ఇస్లాం శత్రువులు ఆర్థికపరంగా చాలా కష్టాలను, నష్టాలను ఎదుర్కొనసాగారు. ఎందుకనగా మక్కా నుండి సిరియాకు వెళ్ళవలసిన ప్రముఖ రాజమార్గం మదీనాకు పశ్చిమ దిశలో ఉన్నటు వంటి ఎర్ర సముద్రంను ఆనుకొని ఉన్నది. అబూ సుఫ్యాన్ వ్యాపార బృంధాలను ముసల్మానులు ఈ మార్గములోనే అడ్డుకోవడానికి ప్రయత్నించ సాగారు. మదీనాకు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తెగలతో కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అందువలనే మక్కాకు చెందిన అవిశ్వాసులు ఆ మార్గంలో తమ వ్యాపార బృంధాలను పంపడానికి ఏ మాత్రం సుముఖముగా లేకుండెను. ముసల్మానుల ఈ అడ్డు వలన అన్యారాధుల ఆర్థిక పరిస్థితులు తలక్రిందులు కాసాగాయి. సిరియాకు చెందిన ప్రముఖ మార్గంను వీడి మరొక నూతన మార్గాన్ని వారు ఎంచుకోవలసి వచ్చింది. ఒకరోజు సఫ్వాన్ బిన్ ఉమయ్య మక్కాకు చెందిన అవిశ్వాసులతో ఇలా అన్నాడు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులు మన జీవనాన్ని కష్టముగా మార్చారు. మనలను మన వ్యాపార కేంద్రానికి వెళ్ళకుండా అడ్డుకుంటున్నారు. ఇప్పుడు మనం ఏమి చేయాలో అర్థం కావడం లేదు. వారు సముద్రపు అంచునుండి వెనుకకు వెళ్ళడానికి ఏ మాత్రం సిద్ధముగా లేరు. సముద్రపు అంచున ఉన్నటు వంటి తెగవారిలో అధికులు కూడ వారితో ఒప్పందాలు, ప్రమాణాలు చేసుకున్నారు. వారందరు ముసల్మానులతో కలిసిపోయారు. ఇప్పుడు మనం వెళ్ళదలచుకున్నచో ఎక్కడి వెళ్ళాలి? చేయాలనుకున్నచో ఏమి చేయాలి?. ఇదే విధముగా మనం మక్కాలోనే కూర్చున్నచో ఉన్న ధనం మొత్తం మన తిండికే అరిగిపోతుంది. మనం నిల్వ ఉంచుకున్న ధనం కూడ ఖర్చు అయిపోతుంది. ఆ తరువాత మనం జీవించడానికి మన వద్ద ఏమి మిగలదు. ఇప్పుడున్న ఈ మూలధనమునే మనం వేసవి కాలంలో సిరియాకు చలి కాలంలో ఎబిసీనియాకు వ్యాపారం కోసం ఖర్చుచేసేవారము. ఇప్పుడు ఏమి చేయాలి?. సఫ్వాన్ బిన్ ఉమయ్య మాటలు విన్నవారందరు ఆందోళనకు గురిఅయ్యారు. అస్వద్ బిన్ ముత్తలిబ్ ఈ విధముగా సలహా ఇచ్చాడు. సముద్రపు మార్గంను వీడి మనం ఇరాక్ మార్గం ద్వారా సిరియాకు వెళ్ళవచ్చును. అందుకు సఫ్వాన్ నాకు ఆ మార్గం గురించి తెలియనే తెలియదు అని అన్నాడు. అప్పుడు అబూ జమ్అ ఆ దారి గూరించి పూర్తి వివరాలు తెలిసిన ఒక వ్యక్తిని నీకు పరిచయం చేస్తాను. అతని పేరు ఫురాత్ బిన్ హయ్యాన్ ఇజ్‌లి. అతడు ఆ మార్గం ద్వార వస్తూపోతూ ఉంటాడు. అతనికి ఆ మార్గం గురించి మొత్తం తెలుసు. అని అన్నాడు. సఫ్వాన్ దేవుని ప్రమాణం! చేసి ఇది చాలా మంచిది. నేను కూడ ఇలాంటి వారి కోసమే ఎదురుచూస్తున్నాను అని అన్నాడు. ఆ తరువాత ఫురాత్‌ను పిలిపించడం జరిగింది. అతడు వచ్చిన తరువాత సఫ్వాన్ అతనితో ఇలా అన్నాడు. నేను వ్యాపార బృంధాన్ని తీసుకొని సిరియాకు వెళ్ళాలి అనుకుంటున్నాను. కాని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మా వ్యాపార బృంధాన్ని అడ్డుకుంటున్నారు. ఎందుకనగా మా వ్యాపార బృంధం వారికి సమీపంలో నుండే వెళ్ళుతుంది. నేను ఇరాక్ మార్గం ద్వారా సిరియాకు వెళ్ళాలి అనుకుంటున్నాను. అప్పుడు ఫురాత్ లాఆ అన్నాడు. నేను మిమ్ములను ఇరాక్ కు చెందిన దొంగ మార్గం నుండి తీసుకవెళ్ళుతాను. మీరు వెళ్ళే విషయం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు ఏ మాత్రం తెలియదు. ఆ మార్గంలో జనాలు ఉండరు, జనవాసాలు ఉండవు అని అన్నాడు. అందుకు సఫ్వాన్ నేను కూడ ఇదే కోరుకుంటున్నాను. ఆ మార్గంలో మాకు ఎలాంటి భయాందోళనలు ఉండవు. ఎందుకనగా ఇప్పుడు చలి కాలం ప్రారంభ కాబోతుంది. కావున దారిలో నీటి అవసరం చాలా తక్కువగా ఉంటుంది. దానిని మేము భరిస్తాము అని అన్నారు.

మొత్తానికి ప్రయాణపు ఏర్పాట్లు మొదలైనాయి. ఆ తరువాత సఫ్వాన్ బిన్ ఉమయ్య బృంధాన్ని కూడ సిద్ధముగా ఉండమని చెప్పాడు. కూడబెట్టిన నగదును చేతపట్టుకున్నారు. వెండి పాత్రలు, వెండి గిన్నెలు, ఇతర సామాగ్రిని కూడ వెంట తీసుకున్నారు. అబూ జమ్అ కూడ సఫ్వాన్‌కు 300 మిష్కాల బంగారంను మరియు వెండిని అప్పగించాడు. తద్వారా అతడు ఇతని కోసం కొనుగోలు చేసుకరమ్మని చెప్పాడు. ఒక మిష్కాల్ బంగారం అనగా సుమారు 4.37 గ్రాములతో సమానం. మొత్తానికి పెద్ద మొత్తంలో బంగారాన్ని అప్పగించాడు. మరొక కథనములో ఈ విధముగా గలదు. సఫ్వాన్ చాలా పెద్ద మొత్తంలో సామాగ్రిని తీసుకొని బయలు దేరినాడు. అతని వద్ద వెండి పాత్రలు మరియు వెండి గిన్నెలు ఉన్నాయి. వాటి విలువ సుమారు 30వేల దిర్హములుగా ఉండవచ్చును. అబూ సుఫ్యాన్ బిన్ హర్బ్ కూడ తనతో పాటు చాలా వెండిని తీసుకొని బయలుదేరినాడు. ఇతర ఖురైష్‌ల నాయకులు కూడ కొనుగోలు చేయడం కోసం వెండి మరియు బంగారంను వ్యాపార బృంధానికి అప్పగించారు. సఫ్వాన్ మరియు అబూసఫ్వాన్‌లే గాకుండా మరికొంత మంది కూడ ఈ వ్యాపార బృందంతో బయలుదేరినారు. వారిలో అబ్దుల్లాహ్ బిన్ రబీఅ హువైతిబ్ బిన్ అబ్దుల్ హుజ్జా వంటివారు. నిజానికి ఫురాత్ బిన్ హయ్యాన్ మార్గదర్శకంలో ఇరాక్ మార్గం ద్వారా ఇరాక్ ప్రాంతం నుండి సిరియా వైపు వ్యాపారం కోసం ఖురైష్‌ల బృంధం బయలుదేరింది.

యుద్ధ తేది మరియు ఇతరర పేర్లను గూర్చి ఈ విధముగా గలదు. ఈ యుద్ధం హిజ్రి 3వ సంవత్సరం జమాఅదిఉల్ ఆఖిర్‌లో జరిగింది. యుద్ధం జరిగిన ప్రాంతం వలన ఆ యుద్ధానికి ఖరాద యుద్ధం అని పేరు వచ్చింది. ఖరాద నజద్ ప్రాంతంలోని నీటి చెలిమలలో ఒక నీటి చెలిమ. మక్కాకు చెందిన ఖురైష్‌లు తమ వంతుగా చాలా జాగ్రతలను తీసుకుంటూ ఈ మార్గం ద్వారా పైన పేర్కొనబడిన ప్రయాణంను మొదలు పెట్టినారు. ఏ విధముగా కూడ వారి ప్రమాణంను గూర్చిన సమాచారం మదీనా వారికి తెలియకూడదని వారు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ తెలిసినచో మనం ఆ మార్గం ద్వారా వెళ్ళిన కూడ మనకు నష్టమే వాటిల్లుతుంది అని భావించసాగారు. కాని అల్లాహ్‌కు మరొకటి ఇష్టం. మక్కా వారి నుండి ఈ సమాచారం బయటపడకుండా ఉండలేక పోయింది. ఈ క్రమంలోనే నుఅయిమ్ బిన్ మస్‌వూద్ షిజఇకి ఈ విషయం తెలిసింది. ఆ రోజులలోనే అతడు ఏదో పని మీద మదీనాకు వెళ్ళవలసి వచ్చింది. అప్పటికి అతడు అధర్మికుడు, అన్యారాధుడిగానే ఉన్నాడు. అతడు మదీనాలోని బనూ నజీర్ తెగ నాయకుడైన కినాన బిన్ అబీ హుఖైఖ్ ఇంట్లో బస చేశాడు. ఆ నాయకుడు ఇతనికి మధ్యంను త్రాపించాడు. ఆ ఇంటికి సలీత్ బిన్ నుఅమాన్ బిన్ అస్లం అనే అనుచరుడు తరుచుగా వస్తూపోతూ ఉండేవాడు. ఆ సమయంలోనే ఈ అనుచరుడు కూడ ఆ నాయకుడి ఇంటికి వెళ్ళాడు. అప్పటికి కినాన బిన్ అబి హుఖైఖ మరియు నుఅయిమ్‌లు మాట్లాడుకుంటున్నారు. నయీమ్ మధ్యం మత్తులో ఊగిపోతున్నాడు. అందుకే అతడు తనను తాను అదుపు చేసుకోలేక పోయాడు. మధ్యం మత్తులో ఆ రహస్యాన్ని బయటికి చెప్పాడు. అతడు సఫ్వాన్ బిన్ ఉమయ్య నాయకత్వంలో ఇరాక్ మార్గం ద్వారా సిరియా వెళ్ళుతున్న వ్యాపార బృందంను గూర్చి పూసగుచ్చినట్లు చెప్పాడు. సలీత్ బిన్ నుఅమాన్ మొత్తం విన్న తరువాత బయటికి వచ్చాడు. ఆపై జరిగిన విషయాన్నంత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిపాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విషయం తెలియడంతోనే వెంటనే ఏర్పాట్లు సిద్ధం చేశారు. 100 మంది గుర్రపు సైనికులతో కూడిన సైన్యాన్ని పంపించారు. ఆ సైన్యానికి హజ్రత్ జైద్ బిన్ హారిస రజి ను నాయకుడిగా నియమించారు.

ఒక యుద్ధంనకు నాయకత్వంను వహించు బాధ్యతను చేపట్టడం హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజికు ఇది మొదటి అవకాశం. అయినా అతడు ఈ యుద్ధంలో విజయాన్ని సాధించాడు.

| వర్తమాన ఖలీఫా వాక్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

మరొౕక కథనములో ఈ విధముగా గలదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజికు 100 మంది సైన్యంను అప్పగించి పంపించారు. వారు వ్యాపార బృంధం వైపు వెళ్ళి వారిని పట్టుకున్నారు. వ్యాపార బృంధానికి చెందిన నాయకులు అడవులలోకి పారిపోయారు. అనుచరులు రజి ఒకరు ఇద్దరు వ్యక్తులను బంధించారు. వ్యాపార బృంధపు సామాగ్రి మొత్తాన్ని తీసుకొని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ యుద్ధ సంపదను 5 భాగాలుగా పంచిపెట్టారు. 5వ భాగం క్రిందికి సుమారు 20వేల దర్హములకు సమానమైన వాట వచ్చింది. మిగిలిన 4 భాగాల వాటను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సైనికులలో పంచిపెట్టారు.

(దాయిర మాఅరుఫ్ సీరద్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 6, పుట 395-398, మక్తబ దారుల్ మఅరుఫ్ లాహొర్) ( కితాబుల్ మఘాజి లిల్ వఖ్దీ, సంపుటి 1, పుట 198, మక్తబ ఆలముల్ కుతుబ్) (ప్రాంగ్ సీరత్ పుట 233, జవాహిర్ అకాడమి, కరాచి 2003)

మరొౕక కథనములో ఇలా గలదు. హజ్రత్ జైద్ రజి చాలా వేగంగా ప్రయాణించి బృంధాన్ని చేరుకున్నారు. ఖురైష్‌ల బృంధం అప్పటికి నిర్లక్ష్యముతో ఖరాద పేరు గల ఒక నీటి చెలిమ వద్ద బస చేయడం కోసం క్రింది దిగారు. అంతలోనే వారి వద్దకు చేరుకున్నారు. అకస్మత్తుగా దాడి చేసి బృంధం మొత్తాన్ని చుట్టు ముట్టారు. సఫ్వాన్ బిన్ ఉమయ్య మరియు ఇతర వ్యక్తులు పారిపోవడం తప్ప మరొౕక దారి కనిపించలేదు. ముసల్మానులు బృంధ నాయకుడైన ఫురాత్ బిన్ హయ్యాన్‌ను మరియు మరో ఇద్దరు వ్యక్తులను బంధించారు. బృంధం వద్ద ఉన్నటు వంటి బంగారం, వెండి సామాగ్రిని పెద్ద మొత్తంలో సమకూర్చినారు. వాటి విలువ సుమారుగా 1 లక్ష దిర్హములకు సమానంగా ఉంటుంది. అది అంతయు యుద్ధ సంపదగా సేకరించారు. ఆ సపందలో నుండి 5వ భాగంను తీసివేసి మిగిలిన 4 భాగాలను సైనికులలో పంచిపెట్టారు. ఖురైష్‌లకు దారిచూపు వ్యక్తి ఫురాత్ బిన్ హయ్యాన్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేతిపై బైఅత్ చేసి ఇస్లాంను స్వీకరించాడు. (అర్రహీఖుల్ మక్తూమ్, అనువాదం పుట 337, మక్తబ సలఫియ్య) ఇక ఈ బృంధానికి చెందిన విషయాలను తరువాత ప్రస్తావించుతాను. ఇన్షా అల్లాహ్.

ఈ వ్యాపార బృంధంను అడ్డుకోవడానికి గల కారణం వారు ముసల్మానులతో యుద్ధం చేయడానికి కావలసిన సామాగ్రిని సమకూర్చుకునేవారు. నేటి కాలంలో కూడ ఏ విధముగానైతే షరతులను విధించడం జరుగుతుందో అలాంటి వాటిలో ఒకటి ఇది. నేటి రోజులలో వారు తమ స్వప్రయోజనాలను పొందడం కోసం ఇలా విధిస్తుంటారు. కొన్ని చోట్ల తప్పుడు విధానంలో షరతులను విధిస్తుంటారు. ఉదా॥ అమెరికా యుగాండాపై షరతులు విధించడానికి గల కారణం వారు పార్లమెంట్‌లో ఎల్‌జిబిటికి వ్యతిరేకముగా చట్టాన్ని ఆమోదించారు. నిజానికి వారు ఈ విషయాన్ని ప్రస్తావించరు. కాని వాస్తవం మాత్రం ఇదే. ఇది నేటి పాలకుల పరిస్థితి. ఇలాంటి వారు ఇస్లాంపై ఆరోపణలు ఏమి చేయగలరు?. మొత్తానికి ఈ విషయాలన్నింటిని ఇన్షా అల్లాహ్ తదుపరి జుమా ప్రసంగంలో ప్రస్తావించెదను.

ఫలస్తీన్‌కు చెందిన పీడిత ప్రజానికం కోసం కూడ దుఆలు చేయండి అని నేను మరల చెబుతున్నాను. ప్రస్తుతం పరిస్థితి లో కనీసం ముస్లిమేతరులు మరియు కొంత మంది రాజకీయ నాయకులు భయపడుతూ భయపడుదూ ఈ దౌర్జన్యంనకు వ్యతిరేకముగా గొంతెత్తు తున్నారు. కొందరు యూదులు కూడ ఈ వ్యవహారాన్ని చూసి విసిగిపోతున్నారు. మాకు ఎందుకు చెడ్డపేరు తీసుకవస్తున్నారు అని ఇస్రాయిల్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. మొత్తానికి చిన్నచిన్నగా వ్యతిరేకత అన్యుల నుండి బయటికి వస్తుంది. ఇప్పుడు వారు ఇకనుండి ప్రతిరోజు 4 గంటల పాటు యుద్ధాన్ని నిలిపి వేస్తామని, ఆ సమయంలో ఫలస్తీన్‌లకు సహాయంను అందించుటకు అవకాశం లభిస్తుందని అంటున్నారు. ఈ మాటపై ఎంతవరకు అవలంభిస్తారో అల్లాహ్‌కే బాగుగా తెలుసు. మిగిలిన 20 గంటల పాటు వారు ఫలస్తీనీయులపై ఎంతగా దౌర్జన్యం చేస్తారో, ఎన్ని బాంబులను విసిరివేస్తారో అల్లాహ్‌కే బాగా తెలియును.

అనేక అగ్రరాజ్యాలు మరియు రాజకీయ నాయకులు కూడ ఫలస్తీనీయుల ప్రాణాలకు ఏ మాత్రం విలువను ఇవ్వడం లేదు. వారు తమ ప్రయోజనాలనే చూసు కుంటున్నారు. కాని వారు కూడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా అల్లాహ్ తాలా కూడ కొంత సమయం వరకు అవకాశాన్ని ఇస్తాడు. కేవలం ఈ ప్రపంచము ఒక్కటే లేదు. పరలోకం కూడ ఒకటి ఉన్నది.

ఈ ప్రపంచంలో మనము ప్రయోజనాన్ని పొందినచో సర్వం పొందాము అని వారు భావిస్తున్నారు. కాని ఈ ప్రపంచంలో కూడ పట్టుకోవడం జరుగుతుంది. మరియు పరలోకంలో కూడ పట్టుబడును. మొత్తానికి మనం అందరం కూడ దుఆలు చేస్తూ ఉండాలి. అల్లాహ్ తాలా పీడిత ఫలస్తీనీయులకు మేలు చేయుగాకా!. వారిపై కొనసాగుతున్న దౌర్జన్యం నుండి వారికి మోక్షాన్ని కల్గించుగాకా!.

ప్రస్తుతం నేను జుమా నమాజ్ తరువాత పరోక్ష జనాజ నమాజ్‌ను చదివిస్తాను.

మొదటి జనాజ మన్సూర బాస్మా గారిది. వీరు హమీదుర్రహ్మాన్ ఖాన్ గారి శ్రీమతి. కొన్ని రోజుల క్రితమే వారు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు నవాబ్ అబ్దుల్లాహ్ ఖాన్ మరియు హజ్రత్ సాహెబ్జాది అమతుల్ హఫీజ్ భేగం రజి గారి మనుమరాలు. హజ్రత్ సాహెబ్జాదా మిర్జా షరీఫ్ అహ్మద్ రజి మరియు హజ్రత్ బూ జీనబ్ భేగం గారి కుమార్తె కూతురు. మియాం అబ్బాస్ అహ్మద్ ఖాన్ మరియు అమతుల్ బారి భేగం సాహెబా గారి కుమార్తె. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. చాలా మంచి స్వభావం గల మహిళమూర్తి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు వారి నిఖా ప్రకటిస్తు చేసిన ప్రసంగంలో కొన్ని హితోపదేశాలు చేశారు. అందువలన నేను ఆ ప్రసంగపు కొంత భాగాన్ని చదివి వినిపిస్తాను. వారు రహ్మ గారు ఇలా తెలిఆరు. నిఖాతో యువతి, యువకులపై కొన్ని నూతన బాధ్యతలు ప్రారంభమవుతాయి. ఆ బాధ్యతలు అంతకు ముందు వారికి ఉండవు. మరల ఇలా తెలిపారు. ఒకటి భార్య భర్తల పరస్పర బాధ్యతలు. అనగా భర్తకు భార్యపై, భార్యకు భర్తపై ఉండే బాధ్యతలు. మరికొన్ని ఇరువురు కలిసి నెరవేర్చు బాధ్యతలు. అవి వారి పిల్లలకు చెందినవై ఉంటాయి. సంతానం విషయంలో కూడ కొన్ని బాధ్యతలు పంచుకోవలసి వస్తుంది. తల్లి తన పిల్లలకు పాలను త్రాగిస్తుంది. తండ్రి త్రాగించలేడు. తండ్రి ఇంటి బయట పరిసరాలలో పిల్లల మంచి చెడులు చూసుకుంటాడు. పిల్లలు తిరుగుబోతులు కాకూడదని జాగ్రతలు తీసుకుంటాడు. మహిళల బాధ్యతలు ఇంటి పరిది వరకు పరిమితమై ఉంటాయి. మొత్తానికి ఇరువురు తమ ఈ బాధ్యతలను నెరవేర్చినచో నేడు కూడ మనం మన పిల్లలను అనేక రకాల చెడల నుండి కాపాడుకోవచ్చును. మరల హుజూర్ రహ్మ గారు ఇలా తెలిపారు. మనం ఈ సందర్భములో పఠించే సూక్తులలో ఇలాంటి నూతన బాధ్యతల వైపు మనకు శ్రద్ధను కల్పించడం జరిగింది. అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. యా అయ్యు హన్నాసు త్తఖూ రబ్బకుము (అన్నిసా: 2) ఈ సూక్తిలో ఇత్తఖుల్లాహ్ కూడ గలదు. మరియు అనేక సూక్తులలో కూడ నిష్టాపరతను గూర్చి ప్రస్తావించడం జరిగింది. కాని నిఖా సమయంలో పఠించే ఈ సూక్తిలో మాత్రం దేవునికి భయపడుము అని గలదు. అనగా ఏ విధముగానైతే అల్లాహ్ తాలా ప్రజలందరిని పోషిస్తున్నాడో మీ ఇరువురుని పోషిస్తున్నాడో అదే విధముగా మీపై కూడ పోషణకు చెందిన కొన్ని బాధ్యతలు గలవు. అలాంటి నూతన బాధ్యతలు మీపై పడనున్నాయి. వాటిని మీరు నిజమైన పోషకుడిగా, అల్లాహ్ నిష్టాపరతను అనుసరించినప్పుడే నెరవేర్చగలరు. రెండవ ఆంశం ఏమిటనగా, ఈ బంధం చాలా సున్నితముగా ఉంటుంది. చాలా అపోహలు మీ అజాగ్రతల వలనే కల్గవచ్చును. వాటి నుండి మిమ్ములను మీరు కాపాడుకోవడం కోసమే ఖూలూ ఖౌలన్ సదీద (అహ్‌జాబ్:71) అని అదేశించడమైనది. అనగా కేవలం నిజాన్ని మాట్లాడడంతో ఇక్కడ సరిపోదు, మనస్సులో ఉన్నది ఉన్నట్లుగా ఎలాంటి వంకర టింకర లేకుండా మాట్లాడవలెను. ఒకవేళ మీరు ఈ ఆదేశాలను పాటించినచో మీ ఇరువురి మధ్యలోఎలాంటి అపార్థములు ఏర్పడవు. ఇక మూడవ విషయం ఏమిటనగా, వల్‌తన్‌జర్ నఫ్‌సున్ మ ఖద్దమత్ లి ఘదిన్ (అల్ హష్‌ర్:19) మీ పెద్దలు భవిష్యత్తును దృష్టియందుంచుకొని మీకు క్రమశిక్షణను నేర్పించారు. కావున మీరు కూడ మీ భవిష్యత్తును దృష్టియందుంచుకొని మీ పిల్లలకు క్రమశిక్షణ నేర్పించవలెను. ఈ భవిష్యత్తు అనేది తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇచ్చే క్రమశిక్షణను బట్టి ఉంటుంది. ఇది ప్రతి తరానికి వేరు వేరు భవిష్యత్తును సూచిస్తుంది. ఒకే రకమైన భవిష్యత్తు ఉండదు. అందుకే ఈ ప్రపంచం మరియు ప్రపంచపు సమాజం చలిస్తుంటుంది. నేడు ప్రపంచం మారిపోయి ఏదోలా తయారు అయ్యింది. మనకు అందించిన శుభవార్తలతో కూడిన గొప్ప విప్లవపు సూచనలు మనకు దూరంగా కనిపిస్తూనే ఉన్నాయి. కావున నేటి తండ్రికి క్రొత్త రకమైన బాధ్యతలు గలవు. మన విషయంలో మన తండ్రులకు ఉన్నవాటికంటే భిన్నముగా ఉన్నాయి. ఒక విషయం చెప్పాలంటే చాలా జాగ్రతగా, చాలా దూరదృష్టితో మనం మన పిల్లల బాధ్యతలను నెరవేర్చుకోవాలి. త ద్వారా అహ్మదియ్యత్ యొక్క శిక్షణ, అనగా ప్రపంచం మొత్తంతో ముడిపడి ఉన్నటు వంటి రాబోవు తరాల బాధ్యతలను గూర్చి మనం శిక్షణ ఇచ్చినచో ఆయా బాధ్యతలను రాబోవు ప్రతి తరం వారు మోయగలరు. మరల వారు ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా మనకు ఆయా ఆంశాలను అర్థం చేసుకోను భాగ్యాన్ని కల్పించుగాకా!. వాటికి అనుగుణముగా ఆచరించు భాగ్యాన్ని అందించుగాకా!.

మరల వారు రహ్మ గారు ఇలా తెలిపారు. నేను ఇప్పుడు ప్రకటించబోయే నిఖా ప్రకటన ఒక ప్రియమైన యువతిది. ఆ యువతి మా చిన్న మేనమామ నవాబ్ అబ్దుల్లాహ్ ఖాన్ మరియు మేనత్త అమతుల్ హఫీజ్ గారి మనుమరాలిది. వారు రహ్మ గారు మరల ఇలా తెలిపారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి 4వ తరం ప్రారంభమైనది. హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారి కుమార్తె కూతురు. మరల వారు ఇలా తెలిపారు. ఆ రెండవ బంధంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ప్రత్యేక అనుబంధం గలదు. రెండింత బాధ్యతలు గలవు. ఒకవేళ బాధ్యతలు రెండింతలు ఉన్నచో మనకోసం శుభవార్తలు కూడ రెండురెట్టు అధికముగానే ఉంటాయి. అదే విధముగా హెచ్చరికలు కూడ రెండింతలు గలవు. మరల వారు రహ్మ గారు ఇలా తెలిపారు. ఈ వంశానికి చెందిన పిల్లలు మరియు పెద్దలు ఆయా బాధ్యతలను అర్థం చేసుకోవాలి. ఎందుకనగా ఒకవేళ రెండింతల బాధ్యతలను నెరవేర్చనిచో అప్పుడు రెండు రెట్లు అధిక కష్టాలను చూడవలసి వస్తుంది. ఈ

వంశానికి చెందిన పిల్లలు మరియు పెద్దలు ఆయా బాధ్యతలను అర్థం చేసుకొందురు గాకా!.

మరల వారు రహ్మా గారు ఇలా తెలిపారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వంశానికి చెందిన యువతి యువకుల నిఖా చదువించేటప్పుడు బంధుత్వం వలన నా మనస్సులో చింతన కల్గుతుంది. దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధ ఏర్పడుతుంది. అల్లాహ్ తాలా వారికి ఈ స్థాయిని అర్థం చేసుకొను భాగ్యంను కల్పించుగాకా!. వారు సేవకులు అయినా కూడ ఇతరుల కంటే ప్రత్యేకం. వారు ఇతరుల కంటే పెద్ద సేవకులుగా మారి ప్రపంచంలో జీవిన్నాని కొనసాగించాలి.

(ఖుత్బాతే నాసిర్, సంపుటి 10, పేజి 710-713, నిఖా ప్రసంగం 5 అక్టోబర్ 1981)

మొత్తానికి ఇవి హితోపదేశపు పదాలు. అందుకే నేను ఇక్కడ వాటిని ప్రస్తావించాను. ప్రియమైన బాస్మా మన్సూరా గారి వ్యక్తిగత జీవితంను గూర్చి వారి కుమార్తె రబీఅ గారు ఇలా వ్రాసారు. మా బాల్యంలోనే మాకు అల్లాహ్ మియాంతో అనుబంధాన్ని ఏర్పర్చింది. తమ అదృష్టం కోసం దుఆలు చేసేవారు. మంచి వ్యక్తులతో అనుబంధాలను కుదర్చడానికి మీరు ఎక్కువగా దుఆలు చేయండి అని అనేవారు. ఆ దుఆల అర్థాలు మాకు మేము పెద్దవారమైన తరువాత తెలిసింది. బాల్యంలో అర్థమయ్యేవి కావు. మా తల్లిగారు ప్రజలను చాలా ప్రేమించేవారు. తమను తాము పట్టించుకోకుండా ఇతరుల మంచిచెడులను చూసేవారు. ఇది నిజం కూడ. చూడడానికి వారు తమకోసం ఖర్చు చేసేవారిలాగానే కనిపించేవారు కాని వాస్తవం అది కాదు. వారు తమ కోసం ఖర్చు చేయకుండా ఇతరుల కోసం ఖర్చు చేసేవారు. ఉదా॥ జల్సా కోసం లండన్ వచ్చేవారు. పేదవారి కోసం బహుమతులను తీసుకవెళ్ళేవారు. తమ కోసం ఏలాంటి కొనుగోలు చేసేవారు కాదు. ఒక బాలికను పెంచి పెద్ద చేశారు. ఆ బాలికకు మంచి బుద్ధులను నేర్పించారు, ఆపై వయస్సు వచ్చిన తరువాత వివాహం చేశారు. ఇలా చాలా మంది యువతుల వివాహం చేయించారు. వారి ఇంటికి కూడ ప్రజలు వచ్చిపోతూ ఉండేవారు. పొరుగు వారికి కూడ భోజనం వండి పంపించేవారు. వారి ఇళ్ళు ఒక సత్రంలా తలపించేది. రోడ్లు ఊడిచే వారు కూడ భోజన సమయంలో వారి వద్దకే వచ్చి భోజనం చేసేవారు. చాల మందికి వారు పించనులను ఇచ్చేవారు. ఒకవేళ మీరు కూడ మీ కోసం ఏదైన కొనుగోలు చేసుకోండి, లేదా దాచిపెట్టుకోండి అని తెల్పినచో అందుకు వారు నేను ఎప్పుడు కూడ రేపటి కోసం ఆలోచించను అని సమాధానం ఇచ్చేవారు. బంధువులలో ఎవరైన జీవిత సమర్పితులు ఉన్నచో వారి పట్ల చాలా శ్రద్ధను చూపేవారు. వారిని విందుకు ఆహ్వానించేవారు. జీవిత సమర్పితులు చాలా త్యాగాలు చేస్తుంటారు కావున వారి మంచి చెడులు చూడాలి అని మాకు కూడ చెప్పేవారు. ప్రతి బంధాన్ని చాలా జాగ్రతగా కాపాడుకునేవారు. ఇతరులు నాతో ఎలా వ్యవహరిస్తారు అని నేను ఎప్పుడు ఆలోచించను అని అనేవారు. ఎప్పుడు ఏదైన పొరపాటు జరిగినచో లేదా తప్పిదము చోటు చేసుకున్నచో వెంటనే ముందుగా క్షమాపణలు కోరేవారు. పనివారిని కోపగించుకున్న తరువాత క్షమాపణలు అడిగేవారు. ఆపై బహుమతులను కూడ ఇచ్చేవారు.

వారి అల్లుడు మిర్జా తఖీ ఉద్దీన్ ఇలా వ్రాసారు. బాల్యంలోనే వారు వసియ్యత్ చేశారు. నేను కూడ చూశాను. వసియ్యత్ ఫారంను చూసి నేను కూడ చాలా ఆశ్చర్యపోయాను. సుమారు 14 సంవత్సరాల వయస్సులో వారు వసియ్యత్ చేశారు. మరల ఇలా తెలిపారు. వారు బాల్యపు కలలను వినిపించేవారు. వారు ఒక కలను చూశారు. అదేమనగా నేను అల్లాహ్ కాళ్ళను గట్టిగా పట్టుకొని ఏడుస్తున్నాను. నేను మేల్కొని చూడగా నిజంగా ఏడుస్తున్నాను. మరల ఇలా తెలిపారు. నేటి వరకు కూడ అల్లాహ్ తాలా నా పనులను పూర్తి చేస్తువస్తున్నాడు.

ఇక్కడ వారికి చెందిన ఒక జీవిత సమర్పితుడు రూహి షా గారు ఉన్నారు. మరల ఇలా తెలిపారు. ఒకవేళ స్నేహం చేసినచో ఆ స్నేహాన్ని కూడ చాలా గొప్పగా నిలుపుకునేవారు. చాలా కృతజ్ఞత గల స్వభావికురాలు. అల్లాహ్ తాలా ప్రీతిని తమ ప్రీతిగా భావించుకునేవారు. అతని అనుగ్రహాలకు కృతజ్ఞతలు తెల్పుకునేవారు. ప్రజలతో ఉన్నతముగా వ్యవహరించేవారు. ఎక్కువగా కృతజ్ఞతలు తెలుపేవారు. ఎదుటి వ్యక్తి స్వయముగా సిగ్గుపడుతాడు.

వారి పెద్దతోటి కోడలు తాహిరా ఫారూఖ్ గారు ఇలా తెలిపారు. నన్ను వదినలా కాకుండా ఒక మిత్రుని వలే మరియు సోదరి వలే చూసుకునేవారు. అమితమైన అభిమానం చూపేవారు. బంధుత్వాలను కొనసాగించేవారు. తమకు నచ్చిన వాటినే ఇతరుల కోసం ఇష్టపడేవారు. ఏ విషయాన్ని మనస్సులో దాచుకునే వారు కాదు. ఖచ్చితముగా మాట్లాడేవారు. నమాజ్ మరియు ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు. ఖుర్ఆన్ కరీంను పారాయణం చేసేవారు. ఖిలాఫత్ తో అమితమైన అభిమానంను కల్గియుండేవారు. అనుబంధాన్ని కొనసాగించేవారు. వారికి అప్పగించిన పనులను చాలా శ్రద్ధతో నిర్వర్తించేవారు. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా!, వారి పిల్లలకు కూడ వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యాన్ని కల్పించుగాకా!. వారికి భర్తఉన్నాడు. వారికి కూడ సహనంను ఓర్పును కల్గించుగాకా! వారి పిల్లలకు కూడ ఓర్పును ప్రసాదించుగాకా!.

రెండవ జనాజ చౌద్రీ రషీద్ అహ్మద్ గారిది. వీరు వ్యవసాయ యూనివర్సిటి ఫైసలాబాద్‌లో మాజి డిప్యూటి రిజిస్ట్రారర్‌గా కొనసాగేవారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వీరు కూడ వసియ్యత్ చేశారు. వీరి కుమారుడు రఫీఖ్ తాహిర్ గారు అక్కడ లాస్ ఏంజిల్స్‌లో జమాఅత్ సేవచేసేవారు. మరల ఇలా తెలిపారు. వారి కుటుంబంలో అహ్మదియ్యత్ మొట్టమొదట వారి పెద్ద సోదరుడు చౌద్రీ బర్కత్ అలీ గారి ద్వార వచ్చింది. ఆ తరువాత వారి తండ్రి మరియు మిగిలిన కుటుంబ సభ్యులకు బైఅత్ చేయు భాగ్యము కల్గింది. 1974నాటి అల్లరులలో ఒక గుంపు యూనివర్సిటి ప్రాంగణంలో ఉన్నటువంటి వారి ఇంటిపై దాడి చేశారు. యూనివర్సిటి క్వాటర్స్‌లో ఉండేవారు. అయినా కూడ అల్లరి మూకలు వారిపై దాడి చేశారు. వారి ఇంటిని దోచుకున్నారు. వారి సామాగ్రిని కాల్చి బూడిద చేశారు. మొత్తానికి వారు ఆ సమయంలో అక్కడి నుండి వెళ్ళిపోయారు. రెండు మూడు నెలల తరువాత పరిస్థితులు చక్కబడిన తరువాత తిరిగి యునివర్సిటికి వచ్చాడు. వైస్ చాన్సలర్ ఇలా అన్నాడు. క్రిస్‌నెట్ మిల్ యొకక యజమాని మీకు జరిగిన నష్టాన్ని తిరిగి ఇస్తానంటున్నాడు, మీకు ఎంత నష్టం వాటిల్లిందో చెప్పండి? అని అడిగినప్పుడు చౌద్రీ రషీద్ గారు ఆకాశం వైపు వ్రేలును చూపిస్తూ ఏమి అవసరం లేదు అని అన్నారు. నేను ఎవరి నుండి సహాయంను ఆశించను. దేవుని కొరకు నేను ఈ నష్టాన్ని భరిస్తాను. దైవ మార్గంలో నాకు ఈ నష్టం వాటిల్లింది. అల్లాహ్ తాలాయే నాకు జరిగిన నష్టాన్ని పూర్తి చేస్తాడు. అని సమాధానం ఇచ్చారు. మొత్తానికి అల్లాహ్ తాలా మరల వారిని అనుగ్రహించాడు. చాలా తక్కువ సమయంలోనే వారు పోగొట్టుకున్నవాటిని సమకూర్చినాడు. ఖిలాఫత్ పట్ల వారికి చాలా అభిమానం మరియు విధేయతతో కూడిన బంధం గలదు. ఆదేశాలను ఒక్కొక్క పదాలుగా ఆచరిస్తుంటారు. యూనివర్సిటి గ్రాంట్ కమిటికి సభ్యులుగా ఉండేవారు. చాలా గొప్ప అరుదైన గౌరవం అది. ఒకసారి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వారికి ఆ సమావేశానికి వెళ్ళడానికి ట్రైన్‌లో ఏసి టికట్‌కు డబ్బులు ఇచ్చారు. తిరుగు ప్రయాణంలో వారి బంధువులు కొందరు తమతో వస్తామని తెలుపగా వారు ఆ టికెట్‌ను మార్పించుకున్నారు. సెకండ్‌క్లాస్‌లో బంధువులతోకలిసి వెళ్ళారు. మిగిలిన డబ్బులను వారు తిరిగి ప్రభుత్వానికి అప్పగించారు. ఇంత గొప్ప న్యాసవంతుడు. ఒకసారి వారు పని చేస్తున్న యూనివర్సిటి గ్రాంట్ కమీషన్‌కు చైర్మన్‌గారి ఆఫీస్‌కు వెళ్ళగా, వారిని కలవడానికి తమ కార్డును ఆఫీసర్‌కు పంపించగా నేరుగా డైరక్టర్‌గారే బయటికి వచ్చి వారికి స్వాగతం పలికారు. ఆ పై తన మిత్రుడికి చూపిస్తూ ఇంత వరకు నేను చెప్పిన న్యాసవంతుడు ఇతడే అని చూపించాడు. అప్పుడు వారు వెంటనే జమాఅత్‌ను గూర్చి పరిచయం చేశారు. నేను అహ్మదీయుడిని అని చెప్పుకున్నారు. నేను అహ్మదీయుడిని అయ్యినందువలనే నాకు ఈ న్యాసగుణం నాలో ఏర్పడింది అని చెప్పారు. అహ్మదీయులకు కూడ ఇదొక గుణపాఠం. ఎల్లప్పుడు నిబద్ధతతో తమ బాధ్యతలను నెరవేర్చవలెను. ఎలాంటి అత్యాశకు గురికావద్దు.

చందాలను చెల్లించు విషయంలో మరియు ఆర్థిక త్యాగాలను చేయు విషయంలో ఎల్లప్పుడు ముందు ఉండేవారు. తల్లిదండ్రులు, సోదరులు, సోదరీమణులులే కాకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తరుపున కూడ క్రమం తప్పకుండా తహ్రీకే జదీద్ మరియు వక్ఫే జదీద్ చందాలను చెల్లించేవారు. చాలా ప్రేమగా వ్యవహరించే వ్యక్తి, యూనివర్సిటికి చెందిన పిల్లలందరిని చెల్లెలుగా, తమ్ముల్లుగా చూసేవారు. ఒక నమాజ్ ప్రత్యేకించి మఘ్‌రిబ్ నమాజ్‌ను మేమందరం కలిసి వారి ఇంట్లో నమాజ్ చేసేవారము. ఎల్లప్పుడు చిరునవ్వుతో పలకరించేవారు. చాలా పొదుపు గల వ్యక్తి, అల్లాహ్ తాలా వారి స్థాయిని అంతస్థును పెంచుగాకా! వారిని మన్నించుగాకా! వారికి పిల్లలకు కూడ వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!. ఆమీన్.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

**"వఅబుదుల్లాహ వలా తుష్‌రికూ బిహీ షైఅంవ్ వబిల్‌వాలిదైని ఇహ్‌సానం వ్వబిజిల్ ఖుర్‌బా వల్‌యతామా వల్ మసాకీన వల్ జారిజిల్ ఖుర్‌బా వల్‌జారిల్ జునుబి వస్సాహిబి బిల్‌జన్‌బి వబ్‌నిస్సబీలి వమామలకత్ అయిమానుకుమ్ ఇన్నల్లాహ లా యుహిబ్బు మన్‌కాన ముఖ్‌తాలన్ ఫఖూరన్- (సూరహ్ నిసా; 37)**

**వయుత్‌ఇమూన త్తఆమ అలా హుబ్బిహీ మిస్‌కీనన్ వయతీమన్ వఅసీరన్-ఇన్నమా నుత్‌ఇముకుమ్ లివజ్‌హిల్లాహి లానురీదు మిన్‌కుమ్ జజాఅన్‌వ్వలా షకూరన్- (సూరహ్ అద్దహ్ర్; 9,10)**

గౌరవనీయులైన సభాధ్యక్షులు, ప్రియమైన శ్రోతలారా! నా ఉపన్యాస అంశము **"ప్రాణుల పట్ల సానుభూతి".**

శ్రోతలారా! ధర్మసమ్మతమైన విషయాల్లో దైవ ప్రాణులకు సేవ, సహాయ, సహకారాలు అందించడాన్ని మానవ సేవ అంటారు. ఇదే పనిని దైవ ప్రసన్నత కోసం చేస్తే, అది ఆరాధన అవుతుంది. సృష్టి సేవ అనగా మానవులతో ప్రేమాభిమానం, అవసరమైన వారికి సేవ చేయడం యొక్క విశిష్టత ప్రతి యుగంలో గుర్తించబడింది. మరియు ఈ పని ప్రతి ధర్మము, మతములో గొప్ప దృష్టితో చూడబడుతుంది. కావున ఇస్లాం ధర్మం మానవ సేవ గురించి చాలా నొక్కిచెప్పింది. ఇస్లాం ప్రపంచంలో సంపూర్ణ సద్భావన, దయా, జాలి మరియు ఉత్తమ ప్రవర్తనతో కూడిన ఏకైక ధర్మం. మానవ సేవ దీని విశిష్ట లక్షణం. అందువల్లనే ఈ ధర్మాన్ని దయామయం, దీని దైవాన్ని దయామయుడు, కరుణామయుడు మరియు దీని ప్రవక్తను విశ్వాలన్నిటికీ దయామయుడు అని అనబడింది.

మానవ సేవ అనేది దైవిక ప్రేమ, విశ్వాస ఆత్మ, ఇహపరలోకాల సాఫల్యానికి మార్గము. ఆర్థిక సేవ మాత్రమే మానవ సేవ కాదు. ఎవరినైనా పోషించడం, ఎవరికైనా విద్యనందించడం, ఎవరికైనా మంచి సలహా ఇవ్వడం మరియు ఏదైనా పని నేర్పించడం, విద్యాభ్యాసానికి సహకరించడం, విద్యాసంస్థను స్థాపించడం, ఒకరి బాధలో పాలుపంచుకోవడం, ఎవరినైనా చిరునవ్వుతో పలకరించడం, ఇలాంటి ఇతర సేవాకార్యక్రమాలన్నీ మానవ సేవకు వివిధ మార్గాలు.

ప్రియమైన సోదరులారా! ధర్మంలో రెండు భాగాలు కలవు. ఒకటి అల్లాహ్ తాలా ఆరాధన, మరొకటి అతని సృష్టిని ప్రేమించడం, సేవ చెయ్యడం. ఇస్లాంలో మానవాళి గౌరవం, దైవ ప్రాణుల సానుభూతి, వారి దు:ఖాన్ని దూరం చెయ్యడము చాలా విలువైనదిగా భావించబడ్డాయి. కావున పవిత్ర ఖుర్ఆన్, ప్రవక్త అహాదీసుల్లో మానవాళి సేవ చెయ్యడం ఉత్తమ నైతికత, గొప్ప ఆరాధనగా పరిగణించబడింది. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్న్ లో అనేక చోట్ల ఈ ముఖ్యమైన విషయం గురించి పదే పదే పేర్కొనడం జరిగింది. వాటిలోని రెండు ఆయతులను నా ఉపన్యాసం ఆరంభంలో పఠించాను- వాటి అనువాదం ఇలా కలదు;-

"మరియు మీరు అల్లాహ్‌నే ఆరాధించండి మరియు ఆయనకు ఎవ్వరినీ భాగస్వాములు చెయ్యకండి. మరియు తల్లి దండ్రులతో, సమీప బంధువులతో అనాథలతో, నిరుపేదలతో మరియు బంధువులైన పొరుగువారితో, అపరిచితులైన పొరుగువారితో, ప్రక్కనున్న మిత్రులతో, బాటసారులతో మరియు మీ ఆధీనంలో ఉన్న బానిసలతో అందరితోనూ ఉదార స్వభావంతో వ్యవహరించండి. నిశ్చయంగా, అల్లాహ్ గర్వితుణ్ణి, బడాయీలు చెప్పుకునే వాణ్ని ప్రేమించడు."

"మరియు అది వారికి ప్రీతికరమైనప్పటికీ, వారు నిరుపేదలకు, అనాథలకు మరియు ఖైదీలకు, ఆహారం పెడుతారు. వారు (ఇలా అంటారు) వాస్తవానికి మేము అల్లాహ్ ప్రసన్నత కొరకే మీకు ఆహారం పెడుతున్నాము. మేము మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్ని, లేదా కృతజ్ఞతలుగానీ ఆశించడం లేదు."

కావున మనకు ఖుర్ఆన్ కరీమ్ సృష్టి పట్ల కరుణను చూపమని ప్రత్యేకంగా సూచిస్తుంది. మరియు దాన్ని తమ విశిష్టత మలుచుకొమ్మని బోధిస్తుంది.

అదే విధంగా ఇస్లాం వ్యవస్థాపకుడు, ఇహపరలోకాల నాయకుడు, మన ప్రవక్త, ఖాతమన్నబియ్యీన్ సల్లల్లాహు అలైహివ సల్లం తమ ఆచరణ ద్వారా మనకు సృష్టి సేవ గురించి సూచించారు. అల్లాహ్ తాలా మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) యొక్క అపరిమితమైన కారుణ్యం గురించి ఇలా పేర్కొన్నారు;-

"వారు విశ్వసించడం లేదని మిమ్మల్ని, మీరు నాశనం చేసుకుంటారా?". (అల్ షుఅరఅ; 4)

హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ఇలా తెల్పినారు;- "హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించారు, హజ్రత్ ముహమ్మద్ (సఅ.స) ఇలా సెలవిచ్చారు;- ఏ ముస్లిమైతే, ఒక చెట్టునాటుతాడో లేదా పంట పండిస్తాడో, ఆ పంట లేదా చెట్టు ఫలాలను మానవులు, పక్షులు, జంతువులు తింటే ఆ చెట్టు పెట్టిన లేదా పంటవేసిన వారి తరపు నుండి దానం (సద్ఖ) అవుతుంది." (తిర్మజీ అబ్వాబుల్ అహ్‌కామ్ బాబ్ ఫీ ఫజ్‌లిల్ ఘర్స్)

హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఉల్లేఖించారు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా ప్రవచించారు;- "సర్వోన్నతుడైన ప్రభువు ప్రళయ దినాన ఇలా ప్రశ్నిస్తాడు;- ఓ ఆదం పుత్రుడా! నేను వ్యాధిగ్రస్తుణ్ణై ఉన్నప్పుడు నీవు నన్ను పరామర్శించలేదే?' అని. దానికి మనిషి, 'ఓ నా ప్రభు! నేను నిన్ను పరామర్శించడమేమిటి? నీవు సర్వలోకాల ప్రభువు కదా!' అని విన్నవించుకుంటాడు. అల్లాహ్ తాలా ఇలా అంటాడు 'నా ఫలానా దాసుడు అనారోగ్యంగా ఉప్పుడు నీవు అతని పరామర్శకు వెళ్ళలేదు. నీవు అతన్ని పరామర్శించి ఉంటే, నన్ను అక్కడ దర్శించేవాడివని నీకు తెలియదా?. మరల అల్లాహ్ తాలా ఇలా అంటాడు;- 'ఓ ఆదం పుత్రుడా! నేను నిన్ను ఆహారం అడిగాను కాని నీవు నాకు ఆహారాన్ని ఇవ్వలేదు. దానికి మనిషి, 'ఓ నా ప్రభు! నీవు స్వలోకాల ప్రభువు నేను నీకు ఆహారాన్ని ఎలా ఇవ్వగలను?. అని విన్నవించుకుంటాడు. అల్లాహ్ తాలా ఇలా అంటాడు 'నా ఫనాలా దాసుడు నిన్ను ఆహారాన్ని అడిగినప్పుడు, నీవు అతనికి ఆహారం ఇవ్వలేదు. నీవు అతనికి ఆహారాన్ని ఇచ్చి ఉంటే, నీవు గొప్ప ప్రతిఫలాన్ని పొందే వాడివని నీకు తెలియదా?. ఓ ఆదం పుత్రుడా! నేను నిన్ను మంచి నీళ్ళు అడిగాను, కాని నీవు నాకు నీరు త్రాగించలేదు. దానికి మనిషి "ఓ నా ప్రభు! నీవు స్వలోకాల పోషకుడవు నేను నీకు నీటిని ఎలా త్రాగించగలను?. అని విన్నవించుకుంటాడు. అల్లాహ్ తాలా ఇలా అంటాడు 'నా ఫనాలా దాసుడు నిన్ను నీటిని అడిగినప్పుడు, నీవు అతనికి నీరు ఇవ్వలేదు. నీవు అతనికి నీరు ఇచ్చి ఉంటే, నీవు గొప్ప ప్రతిఫలాన్ని పొందే వాడివని నీకు తెలియదా?." (ముస్లిం కితాబుల్ బిర్రు వల్ సలత్, బాబ్ ఫజ్‌ల్, ఇయాదతుల్ మరీజ్)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా తెల్పినారు;-

హజ్రత్ నుఅమాన్ బిన్ బషీర్ (రజి) ఉల్లేఖనం ప్రకారంగా, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా సెలవిచ్చారు;- "విశ్వాసులు పరస్పరం ప్రేమ, కరుణ, సానుభూతి ఒక శరీరం వంటిది. దానిలో ఒక భాగానిక నొప్పి కలిగితే, మిగిలిన శరీరమంతా నొప్పి, జ్వరానికి గురవుతుంది." (సహీహ్ ముస్లిం కితాబుల్ బిర్రు వల్ సలత్, వల్ ఆదాబ్, బాబ్ తరాహుముల్ మొమినీన వతఆతుఫిహిమ్ వ తఆజద్‌హుమ్ హదీసు నెం॥ 4813)

ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లంను అడాగాడు;- 'అల్లాహ్‌కు అత్యంత ప్రియమైన వారు ఎవరు?. ఏ కర్మలు అల్లాహ్‌కు ఎక్కువ ఇష్టము?. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం 'ఇతరులకు అత్యధికంగా ప్రయోజనాన్ని చేకూర్చేవారే అల్లాహ్‌కు అత్యంత ఇష్టమైనవారు' అని తెల్పినారు.

(బహావాల-ఉస్‌వాహ్ కామిల్ ఇన్సాన్-పేజీ; 204)

మొదటి నుండి ప్రవక్త (స.అ.స) దైవ ప్రాణులను ప్రేమించేవారు. మరియు వారి అవసరాలను తీర్చే ప్రయత్నం చేసేవారు. మక్కాలో ఉన్న కాలంలో వారు హిల్‌ఫుల్ ఫుదూల్‌లో సభ్యునిగా ఉండేవారు. దీని ప్రధానోద్దేశ్యమేమనగా బాధితులకు సహాయం చెయ్యడం. "ఈ ఒప్పందంలో పాలుపంచుకోవడం నాకు ఒంటేల సంపద లభించినదాని కంటే ఎక్కువ సంతోషాన్నిస్తుందని, నేడు కూడా ఎవరైనా ఈ ఒప్పందాన్ని ఉటంకిస్తూ సహాయం చెయ్యమని కోరినా నేను ఖచ్చితంగా చేస్తాను" అని ప్రవక్త (స.అ.స) అన్నారు.

(సీరత్ ఇబ్నే హష్షామ్)

మొదటి దైవవాణి అవతరించినప్పుడు హజ్రత్ ఖదీజా (రజి) మహా ప్రవక్త (స.అ.స) ఉత్తమ వ్యక్తుత్వం పై ఇచ్చిన సాక్ష్యమే వారి మానవ సానుభూతికి సాక్ష్యము. ఆమె (రజి) ఇలా తెల్పినారు;- **"ఫవల్లాహి లా యుఖ్‌జికల్లాహు అబదన్ ఇన్నక లతసిలుర్రహిమ వతస్‌దుఖుల్ హదీస వ తహ్‌మిలుల్‌కుల్ల వతఖ్‌రీ జ్జైఫ వ తయీను అలనవాయిబిల్ హఖ్ఖి."** అనగా! అల్లాహ్ పై ప్రమాణం, ఆయన మిమ్మల్ని ఎప్పటికీ అవమానపర్చడు. ఎందుకంటే మీరు బంధు మిత్రులతో ఉత్తమంగా వ్యవహరిస్తారు. బీదసాదలకు సహాయం చేస్తారు. ప్రపంచం నుండి అంతరించపోయిన మంచిని స్థాపిస్తారు. అతిథి మర్యాదలు చేస్తారు. కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేస్తారు.

హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) స్వయంగా దైవ ప్రాణులతో కరుణతో వ్యవహరించడమే కాకుండా సహబాలకు కూడా దానిని సూచించేవారు. వారిలో ఈ స్ఫూర్తిని పెంచేలా పర్యావేక్షించేవారు. ఒక రోజు ప్రవక్త (స.అ.స) సహబాలను అడిగారు, "ఈరోజు మీలో ఎవరైనా ఉపవాసం ఉన్నారా?." హజ్రత్ అబూబకర్

(రజి) సానుకూలంగా బదులిచ్చారు. అప్పుడు ప్రవక్త (స) "ఈ రోజు మీలో ఎవరైనా వ్యాధిగ్రసున్ని పరామర్శించారా?." అని అడిగారు. హజ్రత్ అబూబకర్ (రజి) నేను పరామర్శించాను అన్నారు. అప్పుడు ప్రవక్త (స) "మీ ముస్లిం సోదరుని అంత్క్రియల్లో ఎవరు పాల్గొన్నారు?. అని అడిగారు. హజ్రత్ అబూబకర్ (రజి) ఆ అవకాశం నాకు లభించింది, అన్నారు. మహా ప్రవక్త (స.అ.స) "ఈ రోజు పేదలకు ఆహారం ఎవరిచ్చారు?." అని అడాగారు. హజ్రత్ అబూబకర్ (రజి) ఈ వరం కకూడా తనకే దక్కింది, అన్నారు. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా సెలవిచ్చారు;- "ఎవరైతే ఈ పనులన్నీటినీ ఒక్కరోజే చేస్తారో వారు స్వర్గంలోకి ప్రవేశిస్తారు." (సహీహ్ ముస్లిం)

గౌరవ ప్రేక్షకులారా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం యొక్క పూర్ణఛాయ, నిజమైన దాసుడు, ఈ యుగపు మసీహ్, మహ్దీ హజ్రత్ మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ వారు కూడా తన యజమానీ, నామకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం అడుగుజాడల్లో పయనిస్తూ దైవ ప్రాణుల పై సానుభూతి చూపడం తన విశిష్టతగా పెర్కొన్నారు.

హుజూర్ అలైహిస్సలామ్ బైఅతు షరతుల్లో, నాల్గవ షరతును ఇలా పేర్కొన్నారు;-

**నాల్గవ షరతు;-** అల్లాహ్ ప్రాణులకు సాధరణంగా, ముసల్మానులకు ప్రత్యేకంగా కోపోద్రేకాలకులోనై నాలుకతో గానీ, చేతులతోగానీ మరే విధముగా గానీ ఇబ్బంది కలిగించను.

**తొమ్మిదవ షరతు;-** కేవలం అల్లాహ్ ప్రీతి కొరకు ఆయన (సృష్టించిన) ప్రాణుల పట్ల సానుభూతి కలిగి ఉండాలి. అల్లాహ్ ప్రసాధించిన శక్తి, సామర్థ్యాల మరియు అనుగ్రహాల ద్వారా సాధ్యమైనంత వరకు మానవాళికి లాభము చేకూర్చాలి. (ఇష్తిహార్ తక్మీలె తబ్లీఘ్, 12 జనవరి 1889)

**హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ఇలా తెల్పినారు;-**
"ధర్మంలో రెండే భాగాలు కలవు. ఒకటి దేవుణ్ణి ప్రేమించడం. మరొకటి మానవాళిని ఎంతగా ప్రేమించాలంటే, వారి బాధలను మీవిగా భావించి, వారి కోసం దుఆలు చెయ్యాలి." (నసీమ్ దావత్, రూహానీ ఖజాయిన్, సంపుటి;19, పేజీ; 464)

హుజూర్ అలైహిస్సలామ్ ఇంకా ఇలా తెల్పినారు;- "సానుభూతి మూడు రకాలుగా ఉంటుందని గుర్తుంచుకోండి! మొదటిది, భౌతికమైంది, రెండంది ఆర్థికమైంది, మూడవది దుఆల పరమైనది. దీని (దుఆ)లో దబ్బును ఖర్చుపెట్టవలసిన అవసరం ఉండదు. బలప్రయోగం చెయ్యవలసిన అవసరం అంతకంటే ఉండదు. పైగా దీని అనుగ్రహాలు చాలా విశాలమైనవి. ఎందుకంటే, భౌతిక సానుభూతి అతనిలో శక్తి, సామర్థ్యాలు ఉన్నప్పూడు మాత్రమే చూపించగలదు. ఉదా॥ ఒక బలహీన, నిస్సహాయ పేదవాడు ఒకచోట క్రిందపడి కొట్టుమిట్టాడుతున్నచో, శక్తి, సామర్థ్యాలులేని మరో వ్యక్తి అతన్ని పైకి లేపడానికి ఎలా సహాయం చెయ్యగలడు?. అదే విధంగా ఒక వ్యక్తి పేదరికం, నిరాధారుడు, నిస్సహాయుడు ఆకలితో అలమటిస్తుంటే, ధనము లేకుండా అతని పట్ల ఏలా సానుభూతి చూపగలడు. కాని దుఆతో చూపే సానుభూతి ఎంత గొప్పదంటే దీనికి ధనం, శక్తిసామర్థ్యాలు అవసరంలేదు. వాస్తవంగా మానవుడు, మానవునిగి ఉన్నంత వరకు అతడు ఇతరుల కోసం దుఆలు చేస్తూ, ప్రయోజనాన్ని కలిగించవచ్చు. ఈ సానుభూతి యొక్క అనుగ్రహాలు చాలా విశాలమైనవి. ఒక వేళ మానవుడు ఈ సానుభూతిని ఉపయోగించుకోకపోతే ఆతడు చాలా దురదృష్టవంతుడని భావించండి." (మల్ఫూజాత్, సంపుటి; 1, పేజీ; 352,353)

వారు (అ.స) ఇలా తెల్పినారు;- "సామాన్య సానుభూతిని బోధించని ధర్మము, ధర్మం కాదు. మరియు సానుభూతి గుణం లేని మానవుడు, మానవుడు కాదు. మన దైవం ఏ జాతి పట్ల వివక్ష చూపలేదు."

(రూహానీ ఖజాయిన్, సంపుటి; 23, పేజీ; 439)

మరో చోట ఇలా తెల్పినారు;- "నాకు సంబంధిచిన వారు గుర్తుంచుకోండి! ఏ ధర్మం వారనే దానితో సంబంధం లేకుండా మీరు ప్రతి ఒక్కరి పై కరుణ చూపండి. మరియు ఏ తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికి మేలు చెయ్యండి. ఎందుకంటే ఖురాన్ కరీమ్ బోధన ఇదే **"వయుత్ఇమూన త్తఆమ అలా హుబ్బిహి మిస్కీనన్ వయతీమన్ వఅసీర".** "మరియు అది వారికి ప్రీతికరమైనప్పటికీ, వారు నిరుపేదలకు, అనాథలకు మరియు ఖైదీలకు, ఆహారం పెడుతారు." ఖైదీలు వచ్చే బందీలందరూ అవిశ్వాసులే ఉండేవారు. ఇస్లాం కరుణ విశాలమైనది. నా అభిప్రాయం ప్రకారం సంపూర్ణ నైతిక బోధన కేవలం ఇస్లాంకే దక్కింది, ఇంకెవరికి దొరకలేదు."

(మల్ఫూజాత్, సం॥ 4, పేజీ; 219)

మరో చోట ఇలా తెల్పినారు;- "నా పరిస్థితి ఏమిటంటే, నేను నమాజులో ఉండగా ఎవరికైనా నొప్పి వచ్చి, అతని స్వరం నాకు వినపతే నా నమాజును విరమించుకొని, వీలైనంత వరకు అతనికి సహాయం చెయ్యగలిగితే, సహాయం చేస్తాను. కష్టాల్లో, బాధల్లో ఉన్న సోదరున్ని ఆదుకోకపోవడం నైతికతకు విరుద్ధం. అతని కోసం మీరు ఏమీ చెయ్యలేకపోతే, దుఆ అయినా చెయ్యండి. నేను తెల్పేదేమిటంటే...మనవారితోనే కాకుండా పరాయి వారితో, హిందువులతోనూ ఉత్తమంగా ప్రవర్తించండి. వారి పై కూడా సానుభూతి చూపండి. నేను ఎవ్వరినీ లెక్క చెయ్యను అనే తత్వం ఉండకూడదు."

(మల్ఫూజాత్, సం॥ 4, పేజీ; 82,83)

మీరు పరస్పరం కరుణ, దయతో మెదలండి, అని తెల్పుతూ వారు (అ.స) ఇలా ఉపదేశించారు;-
"మానవజాతి పట్ల కనికరం, సానుభూతి చూపడం అనేది ఒక గొప్ప ఆరాధన. మరియు అల్లాహ్ తాలా ప్రసన్నతను పొందే శక్తివంతమైన సాధనం. కానీ ఈ విషయంలో చాలా బలహీనత చూపుతున్నారని నేను గమనిస్తున్నాను. ఇతరుల కష్ట, నష్టాల్లో వారిని ఆదుకోవడం, వారికి సహాయం చెయ్యడం అటుంచి, వారిని చిన్న చూపు చూస్తారు. అవహేళన చేస్తారు. నిరుపేదలతో సత్ప్రవర్తనతో వ్యవరించని, వారిని చిన్న చూపు చూసే వారు కూడా ఆ సమస్యల్లోనే చిక్కుకుంటారేమోనని నేను భయపడుతున్నాను. అల్లాహ్ తాలా అనుగ్రహించని వారు ఆయన ప్రాణులకు సేవ చెయ్యడమే ఆయనకు కృతఘ్నత తెల్పడం. గర్వించరాదు."

(మల్ఫూజాత్, సంపుటి; 4, పేజీ; 438,439- 2003 ఎడిషన్, రబ్వా ప్రచురణ)

మరో చోట ఇలా తెల్పినారు;- "నా దృష్టిలో సానుభూతి పరిధి చా విస్తృతమైనది. అందుకే ఏ జాతి వారిని కూడా దాని నుండి వేరు చెయ్యకండి. నీ సానుభూతిని కేవలం ముసల్మానుల వరకే పరిమితం చెయ్యమనే ఈ నాటి మూర్ఖపు మౌల్వీల వలే నేను ఉపదేశించను. నిశ్చయంగా మీరు దైవ సకల ప్రాణుల పట్ల సానుభూతి చూపండని నేను, మీకు తెల్పుతున్నాను. వారు హిందువులైనా, ముస్లింలైనా లేదా మరెవరైనా గానీ, వారెవరని ఆలోచించకండి. తమ సానుభూతిని కేవలం మన జాతి వారికే పరిమితం చేసేవారి మాటలు నాకు నచ్చవు."

(మల్ఫూజాత్, సంపుటి; 4, పేజీ; 184)

హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) సానుభూతికి సంబంధించిన లెక్కలేనన్ని సంఘటనలు పేర్కొనబడ్డాయి. సమయానుసారం కొన్నింటిని ప్రస్తావిస్తాను.

హజ్రత్ మౌల్వీ అబ్దుల్ కరీమ్ సాహెబ్ ఇలా రాశారు. కొన్ని సార్లు పల్లెటూరి స్త్రీలు మందుల కోసం పెద్దగా తలుపు తట్టేవారు. మిర్జా గారు, వెంటనే తలుపు తెరవండి అని సాదా, సరళమైన భాషలో అనేవారు. హుజూర్ గారు దైవాజ్ఞ వచ్చింది అన్నట్లుగా లేచేవారు. అంటే, ఒక గొప్ప అధికారి ఉన్నాడు, ఆయనకు విధేయత చూపాలి అన్నట్లుగా వెంటనే లేచి తలుపులు తెరిచేవారు. మరియు చాలా సంతోషం, ఉత్సాహంగా మందులు ఇచ్చేవారు.

**జంతువుల పట్ల కనికరము**

కేవలం మానవుల పట్లనే కాకుండా ఈ కనికర భావన జంతువుల పట్ల కూడా ఉండేది. హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) సున్నతు (సాంప్రదాయం) పై నడుస్తూ అల్లాహ్ లక్షణాలన్నీంటినీ అనుసరించే అత్యుత్తమ ఉదాహరణ ప్రవక్త (స.అ.స) తర్వాత స్థాపించబడింది. ఇది కేవలం వారిలోనే ఉండేది.

హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ సాహెబ్ ఇలా పేర్కొన్నారు, ఒకసారి మీయా (అంటే హజ్రత్ ఖలీఫాతుల్ మసీహ్ సాని) హాలు తలుపులు మూసివేసి పిచ్చుకలను పట్టుకుంటుండగా, హజ్రత్ సాహెబ్ జుమఅ నమాజుకు బయటికి వేళుతూ చూసి, ఇలా అన్నారు, ఇంటి పిచ్చుకలను పట్టరాదు. దయలేని వారికి విశ్వాసము ఉండదు.

(సీరతుల్ మహ్దీ, సంపుటి; 1, ఉల్లేఖనం; 178, పేజీ; 176 నూతన ఎడిషన్)

కావున వారు (అ.స) ఆ పక్షిపై దయ చూపుతూనే, విశ్వాసముపై స్థిరంగా ఉండాలంటే హృదయాల్లో దయాభావాలను పెంపొందించుకోవాలని పిల్లలకు ఉపదేశాంచారు.

(సీరతుల్ మహ్దీ, సంపుటి; 1, ఉల్లేఖనం; 178, పేజీ; 313, నూతన ఎడిషన్)

గౌరవ శ్రోతలారా! మనవారి, ఇతరుల పట్ల సానుభూతి చూపడం చాలా ఉన్నత నైజము. అయితే అనేక మంది ఇతరులతో సానుభూతి చూపుతారు, కానీ శత్రువులతో కనికరము చూపడం ప్రవక్త (స.అ.స) ప్రత్యేకత. ఖురాన్ కరీమ్ ఇలా కలదు;- **"వలా తస్తవిల్ హసనతు వలా స్సైయ్యిఅతుద్ఫత్ బిల్లతీ హియ అహ్సను ఫఇజాల్లజీ బైనక వబైనహు అదావతున్ కఅన్నహు వలియ్యున్ హమీమ్" (సూరహ్ హా మీమ్ సజ్దాహ్;35)**

అనువాదము; మంచి, చెడు సమానం కాలేవు. చెడును మంచి ద్వారా తొలగించు. ఆ తర్వాత నీకూ, తనకూ బద్ధవిరోధం ఉన్న వ్యక్తి కూడా నీకు ప్రాణస్నేహితుడైపోతాడు.

ఇస్లాం యొక్క ఈ బోధనను దృష్టిలో ఉంచుకుని, అల్లాహ్ ప్రవక్త (స.అ.స) ఆచరణ అనిర్వచనీయము. మన ప్రియ ప్రవక్త (స.అ.స) వారి శత్రువుల పట్ల సానుభూతి యొక్క సాటిలేని ఉదాహరణలను నెలకొల్పారు. వారి శత్రువుల జాబిత చాలా పెద్దది, అయినా వారి మానవ సానుభూతికి పరిమితులు లేవు.

వారు (స) ప్రవక్త ప్రకటన చెయ్యగానే, అంతకు ముందు అయనన్ను నీతిమంతుడు, న్యాయవరుడని కొనియాడినవారే వారి ప్రాణాంతక శత్రువులు అయినారు. పదమూడు సంవత్సరాల పాటు అనేక రకాల ఇబ్బందులకు గురిచేసి, మదీనాకు వలస వెళ్ళేందుకు కారణమైనారు. మదీనాకు వచ్చిన తర్వాత హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) అక్కడి మూడు యూద తెగలైనా బనూ నజీర్, బనూ ఖురైజా మరియు బనూ ఖైనఖాతో లిఖితపూర్వక శాంతి ఒప్పందం చేసుకున్నారు. కానీ ప్రవక్త (స.అ.స) వారితో ఎంత ఉన్నతంగా ప్రవర్తించినప్పటికీ యూదులు ఆ ఒప్పందంతో సంబంధం లేకుండా అల్లర్లు, తిరుగుబాటు, దౌర్జన్యానికి పాల్పడేవారు. ప్రచారం చెయ్యడానికి తాయిఫ్‌కు వెళ్ళినప్పుడు తాయిఫ్ నాయకులు ప్రవక్త (స.అ.స)ను అవహేళన చెయ్యడమే కాకుండా, నగరంలోని పోకిరి యువకులను వారిని వెంబడించేలా చేశారు. వారు అరుస్తూ, అవహేళన చేస్తూ ప్రవక్త (స.అ.స) పై రాళ్ళురువ్వేవారు. ఇంతటి దౌర్జన్యంపై దైవ స్వాభిమానం ఉప్పొంగి, ఆయన వారి (స.అ.స) వద్దకు పర్వతాల దేవదూతను పంపాడు. దూత అన్నారు, మీరు ఆజ్ఞాపిస్తే ప్రక్క ప్రక్కనే గల ఈ రెండు పర్వతాలను వీరిపై పడేసి వీరిని నాశనం చేస్తాను, అన్నాడు. కానీ ప్రవక్త (స) ఇలా అన్నారు;- వద్దు, వద్దు. వీరిలోనుండే ఒకేదైవాన్ని ఆరాధించే వారు వస్తారని నేను ఆశిస్తున్నాను' అన్నారు.

ఈ సంఘటన నుండి ప్రవక్త (స) ధైర్యసాహసాలు, దృఢ సంకల్పం మరియు అసమానపమైన సహనం, స్థిరత్వం తెలియడంతో పాటు దైవ అసాధారణ ప్రేమ మరియు క్షమా, దయగుణం వంటి గొప్ప మానవ సానుభూతికి నిదర్శనాలు కూడా లభిస్తాయి.

మదీనాకు వచ్చిన తర్వాత హజ్రత్ ముహమ్మద్ (స) అక్కడి మూడు యూద తెగలైనా బనూ నజీర్, బనూ ఖురైజా మరియు బనూ ఖైనఖాతో లిఖితపూర్వక శాంతి, భద్రతల ఒప్పందం చేసుకున్నారు. కానీ ప్రవక్త (స) వారితో ఎంత ఉన్నతంగా ప్రవర్తించినప్పటికీ యూదులు ఆ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ అల్లర్లు, తిరుగుబాటు మరియు దౌర్జన్యానికి పాల్పడేవారు.

మూడు యూదు తెగలు రహస్యంగా ముస్లింల పట్ల అసూయపడేవారు. చివరికి ముగ్గురూ ఒప్పందాన్ని ఉల్లంఘించి, ద్రోహానికి పాల్పడుతూ, శత్రువులతో కలిసి ముస్లింలపై దాడికి పాల్పడ్డారు. అప్పుడు ప్రవక్త (స) ఈ తెగలను ముట్టడించారు. మరియు వారి తిరుగుబాటును సైతం మన్నిస్తూ వదిలేశారు.

ఉహద్ యుద్ధం తర్వాత మక్కాలో తీవ్ర కరువు ఏర్పడి మక్కా ప్రజలు ముఖ్యంగా పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతన్న విషయం తెలియగానే హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) మానవ సానుభూతితో మక్కాలోని పేదల కోసం తన తరఫున కొంత వెండిని పంపి వారి (స) మనసులో శత్రువుల పట్ల కూడా నిజమైన సానుభూతి కలదని తన చర్యల ద్వారా నిరూపించారు.

మక్కా విజయం సాధించబడి, ప్రత్యర్థులందరూ వారి (స.అ.స) అదుపులోకి వచ్చారు. అప్పుడు "లా తస్‌రీబ్ అలైకుముల్ యౌమ్" అని ప్రాణాంతక శత్రువులను క్షమించారు. వీరు, తమ నీచమైన నేరాల మూలంగా శిక్షార్హులై, తమ శిక్షకై నిరీక్షిస్తున్న వారందరినీ క్షమించి ప్రపంచ చరిత్ర, ప్రవక్తల చరిత్రలో లభించని ఉదాహరనలను నెలకొల్పినారు ఈ సంఘటన హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ప్రపంచ మానవులందరి కంటే ఎక్కువ దయ, జాలి మరియు వారి మహోపకారి అసాధారణమైన మానవ సానుభూతికి ప్రళయం వరకు సాక్ష్యమిస్తుంటుంది.

ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ కూడా హజ్రత్ ముహముద్ (స.అ.స) యొకు అడుగుజాడలో నడుసూ తన శతువుల పట కనికరం యొక్క అద్భుతమైన ఉదాహరణలను చూపినారు. వారు (అ.స) ఇలా తెల్పినారు;- "ఆయన దాసుల పై దయచూపండి. వారికి మీ చేతులతో, నాలుకతో లేదా మరేవిధంగానూ హింసించకండి. మరియు సృష్టి మేలు కోసం పని చెయ్యండి. మీ ఆధీనంలో ఉన్న వారి పై కూడా ఎవరి మీద గర్వాన్ని ప్రదర్శించకండి. దుషించిన వారిని కూడా దూషించకండి. దయా, జాలి గుణం మరియు సత్సంకల్పి, సృష్టి పట్ల సానుభూతి కలిగి ఉండండి. తద్వారా మీరు అంగీకరించబడుతారు. .......పెద్దవారై, చిన్న వారిపై దయ చూపండి. విజ్ఞానవంతులై అజ్ఞానులకు ఉపదేశం చెయ్యండి, కానీ గర్వాన్ని పదర్శిస్తూ వారిని అవమానించకండి. మరియు ధనవంతులుగా ఉండి, పేదవారికి సేవ చెయ్యండి. కానీ దర్పాన్ని చూపుతూ వారి పై గర్వపడకండి. వినాశకర మార్గాల నుండి భయపడండి."

(కిష్తి నూహ్, రూహానీ ఖజాయిన్, సంపుటి; 19, పేజీ; 11-12)

ఈ బోధనలే అహ్మదియ్య జమాతు సానుభూతి బావంతో సమాజ సేవ పట్ల అందరి కంటే ఎక్కువ శ్రద్ధ చూపడానికి దారితీసింది. దైవ ప్రాణుల పట్ల సానుభూతి చూపడం, వారి బాధలను దూరం చెయ్యడం అహ్మదియ్య జమాతు యొక్క ప్రధాన లక్ష్యాలలో ఒకటి. కాబట్టి, మసీహ్ మౌఊద్ (స) ఈ నిస్వార్థ సేవ, వారి త్యాగం యొక్క ఒక సంఘటనను నేను మీ ముందుంచుతాను;- "పంజాబులో ప్లేగు వ్యాధి తీవ్రంగా ఉన్న కాలంలో ఈ ప్రాణాంతక వ్యాధితో లెక్కలేనంత మంది ప్రజలు మరణిస్తున్న రోజుల్లో, హజ్రత్ (అ.స) కనికర భావాలు ఎలా ఉన్నాయి అనే విషయం గురించి హజ్రత్ మౌల్వీ అబ్దుల్ కరీమ్ సాహెబ్ సియాల్కోటి రజిఅల్లాహ్ అనుహు ఇలా తెల్పినారు;- వారు, మసీహ్ మౌఊద్ (అ.స) ఏకాంతంలో దుఆ చేస్తుండగా విని విచార సాగరంలో మునిగిపోయారు. వారు ఇలా తెల్పినారు;

"ఆ దుఆలో వారి (అ) మాటల్లో ఎంత బాధ, కలత ఉంది అంటే, అది విన్నవారు కరిగిపోతారు. వారు పురిటి నొప్పులతో తల్లడిల్లే ఒక స్త్రీ వలె అల్లాహ్ ఆస్థానంలో ఏడుస్తున్నారు. నేను శ్రద్ధగా విన్నాను వారు దైవ సృష్టిని ఈ ప్లేగు వ్యాధి నుండి రక్షించమని "ప్లేగువ్యాధి శిక్ష మూలంగా వీరు నాశనమైతే, నిన్ను ఎవరు ఆరాధిస్తారు.?" అని వేడుకొంటున్నారు. (సీరత్ తయ్యబా, పేజీ; 54, బహవాల సీరత్ హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) షమాయిల్ వ అఖ్లాఖ్, హిస్స సువ్యమ్ (మూడం భాగం), పేజీ; 395, రచన; షేఖ్. యాఖుబ్ అలీ సాహెబ్ ఇర్ఫానీ (రజి))

హుజూర్ (అ.స) తన జమాతుకు ఉపదేశిస్తూ ఇలా తెల్పినారు;-

గాలియాం సున్‌కే దుఆ దో పాకే దుఖ్ ఆరామ్ దో కిబర్ కీ ఆదత్ జో దేఖో తుమ్ దిఖావో ఇంకసార్


అనగా! దుర్భాషలను విని వారి కోసం దుఆలు చెయ్యండి, స్వయంగా ఇబ్బందులను భరిస్తూ ఇతరులకు విశ్రాంతిని కల్పించండి. గర్వపు ప్రదర్శనను చూస్తే, మీరు వినయాన్ని చూపించండి.

కావున నేడు అహ్మదియ్య జమాతు హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) మరియు అహ్మదియ్య ఖలీఫాల ఉపదేశాల వెలుగులో మానవ సేవ అనే ముఖ్యవిధిని నిర్వర్తించడం తమ కర్తవ్యంగా భావిస్తుంది. మరియు ఇందులో విశేషమైన సేవలు చేసేందుకై కృషి చేస్తున్నది.

**వైద్యం ద్వారా మానవ సేవ;-**

హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) మరియు వారి ఖలీఫాల నుండి వైద్యం, దుఆల సానుభూతి సేవలు నిత్యం కొనసాగుతున్నాయి. ఖాదియాన్ నూర్ హాస్పిటల్, రబ్వా ఫజ్‌లె ఉమర్ హాస్పిటల్, నుస్రత్ జహాఁ పథకంలో భాగంగా ఆఫ్రికాలోని 39 హాస్పిటల్స్ ద్వారా మానవాళికి సేవ, అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉచిత మెడికల్ క్యాంపుల ద్వారా విలియన్ల కొద్ది రోగులకు ఉచిత పరీక్షలు మరియు మందులు సరఫరా ద్వారా సేవలు అందించబడ్డాయి.

అలాగే హోమియోపతి వైద్య విధానం ద్వారా ప్రపంచవ్యాప్తంగా జమాతు వేలాది ఫ్రీ హోమియోపతి డిస్పెన్సరీల ఏర్పాటు, తాహిర్ హోమియోపతి పరిశోధనా ఇన్స్టిట్యూట్ ద్వారా కూడా సేవలు అందించ బడుతున్నాయి.



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)



**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 29 - FEB - 2024 Issue No - 09

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

**విద్యా సేవలు;–**

నుస్రత్ జహా "ఆగే బఢో" ముందుకు సాగు పథకం కింద ఆఫ్రికాలోని అనేక దేశాల్లో పటు స్కూళ్లద్వారా లక్షలాది మంది విద్యార్థులకు చదువుకునే సౌకర్యాన్ని కల్పించడం. ఉన్నత విద్యకై సహాయం, స్కాలర్‌షిప్‌లు మరియు గ్రాంట్లు అందించడం. ఉచిత కోచింగ్ తరగతుల నిర్వాహణ, కెరీర్ ప్లానింగ్ సెమినార్లు, బుక్ బ్యాంక్‌ల ద్వారా నిరుపేద విద్యార్థులకు పుస్తకాల అందజేత, అలాగే ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది పేద పిల్లలకు విద్యాను నేర్పించడం వంటి అనేక కార్యక్రమాల ద్వారా మానవ సేవ చేస్తున్నది.

**అనాథ, వితంతువుల పోషణ;–** అనాథ, వితంతువుల పోషణ సేవలు,

వితంతులకు ఆర్థిక సాహాయానికై శాశ్వత ఉపకార వేతనాల సౌకర్యం, బైతుల్ హమ్‌ద్ పథకం కింద నిరుపేదల ఇంటి నిర్మాణానికి సహాయం మరియు అమరవీరుల, దైవ మార్గంలో ఖైదు అయిన వారి కుటుంబాల కోసం సయ్యద్నా బిలాల్ ఫండ్ ఏర్పాటు ప్రత్యేకమైన స్థానం కల్గిఉంటాయి.

గౌరవ శ్రతలారా! ఈ పపనులను ఒక పటిష్టమైన వ్యవస్థ క్రింద నిర్వహించడం కోసం హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబె (నాల్గవ) 1995లో హ్యుమానిటీ ఫస్ట్‌ను ప్రారంభించారు.

కావున మానవ సేవ అహ్మదియ్య జమాతులో చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. అల్లాహ్ దయతో నేడు ఐదవ ఖలీఫా యొక్క శుభ కాలంలో, అహ్మదయ్య జమాత్ ఉత్తమ సమాజంగా మారుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజల మేలు కోసం కృషి చేస్తున్నది. జమాతు సంస్థ హ్యూమానిటీ ఫస్ట్ ప్రపంచవ్యాప్తంగా కష్టాల్లో ఉన్న మానవాళికి సేవ చెయ్యగల్గుతున్నది.

అల్లాహ్ దయతో హ్యుమానిటి ఫస్ట్ శాఖలు యాబైకి పైగా దేశాల్లో నెలకొల్పబడ్డాయి. అవి రంగు, జాతి మరియు మతం, వర్గం, ప్రాంతం వంటి తారతమ్యాలు లేకుండా పేద, అర్హులైన మరియు నిస్సహాయ మానమాళికి అనేక రకాల సేవలందిస్తున్నది.

15 ఏప్రిల్ 1938న ఖుద్దాముల్ అహ్మదియ్యను ఉద్దేశించి సయ్యద్నా హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజిఅల్లాహ్ అనుహు ఇలా పేర్కొన్నారు;– "మానవ సేవ కార్యక్రమాలను సాధ్యమైనంత వరకు విస్తృతం చెయ్యాలి. ధర్మం, జాతి అనే అడ్డంకులను చెరిపేస్తూ కష్టాల్లో ఉన్న ప్రతీ ఒక్కరి కష్టాన్ని దూరం చెయ్యాలి. మన దైవం విశ్వ ప్రభువు, ఆయన ఏవిధంగానైతే మనల్ని పుట్టించాడో, అదే విధంగా హిందువులను, సిక్కులను మరియు క్రైస్తవులను కూడా పుట్టించాడు. కావున అల్లాహ్ తాలా మనకు అవకాశం ఇస్తే, మనం అందరికీ సేవ చేయాలి.'' (అల్ ఫజల్, 22 ఏప్రిల్ 1938)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబె రహ్మహుల్లాహ్ మానవాళి పట్ల తన సానుభూతి కోరికను వ్యక్తపరుస్తూ ఇలా తెల్పినారు;– "ప్రపంచమంతటిలో సానుభూతి చూపేవారిలో అహ్మదియ్య జమాతు అత్యంత సానుభూతిని ఆచరణాత్మకంగా ప్రదర్శించాలన్నదే నా కోరిక......ఈ విషయంలో అల్లాహ్ తాలా నా హృదయంలో అపారమైన ఉత్సాహాన్న కల్పించాడు. నా కోరిక ఏమిటంటే...అహ్మదియ్య జమాతు మానవ సానుభూతిలో విస్తృత, దీర్ఘకాలం గొప్ప సేవలందిస్తూ, అహ్మదియ్య జమాతు మానవాళి పట్ల ప్రపంచంలో అందరికంటే ఎక్కువ సానుభూతి చూపేదిగా, దాన్ని ఆచరించి చూపే జమాతుగా మారాలి." (ఖుత్బాత్ తాహిర్, సంపుటి;2, పేజీ; 572–573, ప్రచురణ, తబఅ అవ్వల్ ఫిబ్రవరి 2005)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ జల్సా సాలానా జర్మనీలో ఇలా ఉపన్యాసించారు;– "సభ యొక్క లక్ష్యాలను వివరిస్తూ, హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) ఆరాధనలు, ప్రచారం, దైవభక్తి మరియు అనేక ఇతర అంశాల గురించి సూచించినట్లుగానే, మానవాళి హక్కులను గురించి చాలా ఉపదేశించారని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. కావున నీజమైన మానవ సేవాభావం మానవునిలో ఉద్భవిస్తే, అల్లాహ్ హక్కులను నెరవేర్చడం స్వయంగా జరుగుతూ ఉంటుంది. కాబట్టి ప్రతి అహ్మదీ దీనిపై దృష్టి సారించాలి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ జల్సాకు సంబంధించి ఏ ప్రకటణ లేదా కరపత్రం ఇచ్చినా ఈ విషయాన్ని ముందుగా ప్రస్థావించేవారు. వారు దైవభీతి, దైవ భక్తి, దైవ మార్గంలో కృషి గురించి సూచిస్తూనే, మృదుత్వం, పరస్పర ప్రేమాభిమానం మరియు సోదరభావం, వినయ, వధేయతల గురించి కూడా అంతే గట్టిగా తెల్పేవారు. మరియు కేవలం దైవారాధనే దైవ భక్తి కాదు, కేవలం జమాతు సేవ చెయ్యడమే దైవభక్తి కాదు, కేవలం అల్లాహ్, ప్రవక్తతో ప్రేమాభిమానాలను వ్యక్తపర్చడమే దైవభక్తి కాదు, హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ.స) మరియు అహ్మదియ్య ఖలాఫత్‌తో ముడిపడి ఉండడమే దైవభక్తి కాదు. దైవభక్తి ఎప్పుడు పరిపూర్ణం అవుతుందంటే.... తల్లిదండ్రుల హక్కులు, భార్యాపిల్లల హక్కులు మరియు భర్తల, పిల్లల హక్కులు, బంధువుల, మిత్రుల హక్కులు, ఇరుగు పొరుగువారి హక్కులు, సోదర, సోదరీల హక్కులు, జమాతు సభ్యుల హక్కులు, చివరికి శత్రువుల హక్కులు కూడా నెరవేర్చబడుతున్నప్పుడే దైవభక్తి పరిపూర్ణం అవుతుంది. ఈ బోధనలన్నీ ఖుర్ఆన్ కరీమ్‌లో కలవు............కావున ఒక అహ్మదీ ముసల్మానుతో, ఒక అహ్మదీ ముసల్మానుతోనే కాదు ప్రతి ముసల్మానుతో అన్ని రకాల అసమంజసమైన ఇబ్బందులతో సురక్షితంగా ఉండాలి. మరియు కేవలం ముసల్మానులే కాకుండా అల్లాహ్ ప్రాణులన్నీ సురక్షితంగా ఉండాలి.

శ్రోతలారా! అహ్మదియ్య జమాతు నిజమైన ఇస్లామీ ఖిలాఫత్ ఆధ్వర్యంలో కేవలం అల్లాహ్ కై మానవ సేవ చేస్తున్నది. అహ్మదియ్య జమాతు ఎల్లప్పుడూ "ఇన్న అజ్‌రి ఇల్లా అలల్ రబ్బుల్ ఆలమీన్" (అల్ షుఅరా;165) అనగా! నా ప్రతి ఫలం సర్వలోకాల ప్రభువు వద్ద ఉన్నది. అనే సాద్ధాంతము పై నడుస్తూ మానవ సేవ చేస్తున్నది. అలాగే సుస్పష్టంగా ఇలా ప్రకటిస్తున్నది. "లా నురీదు మిన్‌కుమ్ జజాఅంవ్వలా షుకూర" (అద్దహ్‌ర్; 10) అనగా! మీ నుండి మేము ఎటాంటి ప్రతిఫలాన్నిగానీ, కృతజ్ఞతలనుగానీ ఆశించడంలేదు.

మనం పూర్తి దయాగుణంతో మానవాళికి సేవ చేస్తూ, సమాజాన్ని స్వర్గసీమగా మార్చే ప్రయత్నం చేసే, సౌభాగ్యాన్ని అల్లాహ్ తాలా మనకు ప్రసాధించుగాక!

అల్లాహ్ తాలా జమాతు సభ్యులకు ఆయన బోధనల ఆధారంగా స్వచ్ఛమైన, ప్రతిఫలరహిత సేవలు చేసే భాగ్యాన్ని కల్గించుగాక!

హజ్రజ్ ఖలీఫతుల్ మసీహ్‌ల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఉపదేశాలతో నా ఈ ఉపన్యాసాన్ని ముగిస్తాను. హుజూర్ గారు ఇలా తెల్పినారు;– "సాధ్యమైనంత వరకు మానవ సేవ చెయ్యడం అహ్మదియ్య జమాతు ప్రత్యేకత. అందుబాటులో ఉన్న సాధనాల ద్వారా మానవాళికి వ్యక్తిగతంగానూ, సంఘంగానూ ఎంత సేవ చెయ్యవచ్చో అంతా చేస్తుంది. జమాతు సభ్యులు సాధ్యమైనంత వరకు పేదల ఆకలి తీర్చేందుకు, వైద్యం అందించేందుకు, విద్యను అందించేందుకు, పేదల వివాహాలకు, జమాతు పరంగాను సహాయం చేస్తూ బైఅతు ప్రతిజ్ఞను పూర్తి చేస్తారు, చేయ్యాలి. అల్లాహ్ తాలా మనల్ని తమ మిగులు ఆహార ఉత్పత్తుల్ని వృధా చేస్తారు కానీ వారి రాజకీయ ప్రయోజనాలు, లక్ష్యాలు పూర్తి కానీ బాధల్లో మానవాళికి ఇవ్వని దేశాలు, జాతుల మాదిరిగా కానివ్వరాదు.........అల్లాహ్ తాలా ఇంతకు ముందు కంటే అహ్మదియ్య జమాతుకు మానవ సేవ చేసే సౌభాగ్యాన్ని ప్రసాధించుగాక"!! (ఖుత్బాత్ మస్రూర్, సంపుటి;1, పేజీ; 318)

అల్లాహ్ తాలా మనకు ఖురాన్‌కరీమ్, ప్రవక్త (స) హదీసుల, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ఉపదేశాల వెలుగులో మానవ సానుభూతికి ప్రతిరూపంగా మారుతూ "ప్రేమ అందరితోనూ, ద్వేశం ఎవ్వరితోను లేదు" అనే నినాదంతో మతం, జాతి, రంగు, రూపు తేడా లేకుండా కేవలం అల్లాహ్ ప్రీతి కోసం ప్రాణులన్నింనటితో సానుభూతితో మెలిగి, అల్లాహ్ ప్రసన్నతను, ఆనందాన్ని పొందే అవకాశాన్ని ప్రసాధించుగాక!!! (ఆమీన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz